# తొలివార్త
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com

ప్రచురణ : రంగారెడ్డి  ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్  సంపుటి : 02  సంచిక : 157  సోమవారం  12 - 10 - 2026  వెల : 4/-  పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial







# ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా

- రాంచందర్ రావుకు మంత్రి పొన్నం సవాల్
- ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదన్న మంత్రి పొన్నం సమగ్ర ప్రక్షాళన చేస్తే సరిగా చేయాలని డిమాండ్ చేశారు
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 11 :** ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా తేదీ, సమయం చెప్పాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'సర్'లో ఏవైనా తప్పులు జరిగితే వాటిని సరిదిద్దుకుందామని, బీజేపీ కార్యకర్తలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిస్తే ప్రజాస్వామ్యానికి మేలు జరిగేదని సూచించారు. కానీ సర్‌పై జరుగుతున్న ఆందోళనలను తప్పుబడుతూ, ఓటు హక్కు కోల్పోయిన వారు ఎవరైనా ఉన్నారా అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రశ్నించడం సరికాదని మంత్రి పొన్నం తీవ్రంగా మండిపడ్డారు.ఓటరు జాబితా సమగ్ర ప్రక్షాళన చేస్తే సరిగా చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. ఓటు కోసం కొట్లాడే వారిని దూషించడం తగదన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా, - మిగతా 2 లో



## డేటా సెంటర్ల ఏర్పాటులో వాటి భద్రత, గోప్యత కీలకం

- తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు
- ఏఐ వినియోగంలో బాధ్యత, పారదర్శకత అవసరం
- డిజిటల్ వ్యవస్థల భద్రతపై ప్రత్యేక దృష్టి
- విద్యా రంగంలో సాంకేతికతతో మెరుగైన ఫలితాలు
- నీట్ పేపర్ లీక్ తర్వాత డేటా భద్రతపై మరింత అప్రమత్తత
- విద్యార్థుల అభ్యాసానికి ఏఐ ఆధారిత పరిష్కారాలు
- ఎడ్యుకేషన్ టెక్నాలజీని వినియోగిస్తున్న 77 శాతం మంది పిల్లలు

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 11 :** డేటా రక్షణ, గోప్యతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. డేటా గోప్యతను కాపాడటం, డిజిటల్ వ్యవస్థలను సురక్షితంగా ఉంచడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటులో వాటి భద్రత, గోప్యత - మిగతా 2 లో

## ఇక ప్రైమరీ స్కూళ్లలోనూ 'భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్' యూనిట్లు



- రాష్ట్రంలో బీఎస్‌జీ యూనిట్లను పెంచేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తుంది
- ఈ ఏడాది మొత్తం 3,253 పాఠశాలల్లో బీఎస్‌జీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు
- ప్రాథమిక పాఠశాలల్లో బీఎస్‌జీ యూనిట్లు ప్రారంభం

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 11 :** విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే నాయకత్వ లక్షణాలు, సేవాభావం, క్రమశిక్షణను పెంపొందించే లక్ష్యంతో విద్యాశాఖ ఓ కొత్త ప్రణాళికతో ముందుకొచ్చింది. రాష్ట్రంలోనే మొదటిసారిగా ప్రాథమిక, ప్రాథమికోన్నత - మిగతా 2 లో

## ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్



- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- 25 నగరాలకు మెట్రో సేవలు
- తమిళనాడు పర్యటనలో భాగంగా 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. చెన్నై విమానాశ్రయంలో ప్రధానికి గవర్నర్ అర్లేకర్, సీఎం విజయ్ ఘన స్వాగతంపలికారు

**తొలివార్త, ఢిల్లీ, అక్టోబర్ 11 :** ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్ మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2014 నుంచి మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయని కొనియాడారు. రక్షణ పరికరాల తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. 12 ఏళ్లలో అనేక రంగాల్లో మార్పులు తెచ్చినట్లు చెప్పారు. తయారీ రంగంలో వృద్ధి వల్ల యువతకు ఉపాధి - మిగతా 2 లో



Ministry of External Affairs
Government of India

STATEMENT

We strongly condemn the repeated attacks on Riyadh's King Khalid International Airport over the past few days, including the dastardly attack on October 10, which have led to loss of lives, injuries and damage to property. We express our condolences to the families of the deceased and wish speedy recovery to the injured persons.

The repeated attacks on civilians and civilian infrastructure are completely unacceptable and must cease immediately.

We stand in solidarity with the people and the government of the Kingdom of Saudi Arabia in defence of their sovereignty, and hope that peace and normalcy returns to the region at the earliest.

11 October 2026

- రియాద్ ఎయిర్‌పోర్ట్ ఘటనపై భారత్ ఘాటు స్పందన
- రియాద్ ఎయిర్‌పోర్ట్‌పై క్షిపణి దాడిని తీవ్రంగా ఖండించిన భారత్
- ఈ దాడిలో 12 మంది మృతి.. 300 మందికి పైగా గాయాలు
- పౌరుల లక్ష్యంగా దాడులు చేయడం ఆమోదయోగ్యం కాదన్న భారత విదేశాంగ శాఖ
- సౌదీ ప్రభుత్వానికి, ప్రజలకు సంఘీభావం

**తొలివార్త, ఢిల్లీ, అక్టోబర్ 11 :** సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన క్షిపణి దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడిలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 300 మందికి పైగా గాయపడ్డారు. పౌరులు, పౌర మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఇలాంటి దాడులు పునరావృతం కావడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.గత దశాబ్ద కాలంలో సౌదీ గడ్డపై జరిగిన అత్యంత భయానక దాడిగా దీనిని భావిస్తున్నారు. రియాద్‌లోని కింగ్ ఖలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దేశీయ విమానాల కోసం కేటాయించిన టెర్మినల్స్ 3, 4 ఉన్న ప్రాంతంలో ఈ క్షిపణి దాడి జరిగింది. అక్టోబర్ 10న జరిగిన ఈ దారుణ ఘటనతో పాటు గత - మిగతా 2 లో

## పడవ ప్రమాదంలో 109 మంది మృతి

- ఆఫ్రికా తీరంలో పెను విషాదం..
- ఆఫ్రికా తీరంలో వలసదారులతో వెళుతున్న పడవ బోల్తా
- ప్రమాదంలో 15 మంది చిన్నారులతో సహా 109 మంది మరణం
- మరో 116 మంది ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న గాలింపు చర్యలు
- జిబౌటి నుంచి యెమెన్‌కు వెళుతుండగా జరిగిన ఘోర దుర్ఘటన
- 80 మందిని అధికారులు కాపాడగా, సహాయక చర్యలు చేపట్టిన ఐఓఎం



**తొలివార్త, ఢిల్లీ, అక్టోబర్ 11 :** ఆఫ్రికా తీరంలో పెను విషాదం చోటుచేసుకుంది. మెరుగైన భవిష్యత్తు కోసం వలస వెళుతున్న వారి జీవితాలు సముద్రంలో కలిసిపోయాయి. సుమారు 350 మందితో ప్రయాణిస్తున్న ఒక పడవ బోల్తా పడిన ఘటనలో 109 మంది ప్రాణాలు కోల్పోయారు. - మిగతా 2 లో

## చెన్నైలో కొత్త మెట్రోకు పచ్చజెండా



- తొలి ప్రయాణం చేసిన ప్రధాని మోదీ, సీఎం విజయ్
- చెన్నై మెట్రో ఫేజ్ 2లో కీలకమైన పూనమల్లి-వడపళని మార్గం ప్రారంభం
- జెండా ఊపి రైలును ప్రారంభించి ప్రధాని మోదీ, సీఎం విజయ్
- కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించిన ఇరువురు నేతలు
- సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో 15 కిలోమీటర్ల మేర ఈ మార్గం నిర్మాణం
- పశ్చిమ శివార్ల నుంచి నగర కేంద్రానికి తగ్గనున్న ప్రయాణ సమయం

**తొలివార్త,చెన్నై, అక్టోబర్ 11:** చెన్నై మహానగరంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. చెన్నై మెట్రో రైల్ ఫేజ్ 2లో భాగంగా - మిగతా 2 లో



## ఇంద్రకీలాద్రిపై దసరా శోభ

- బాలాత్రిపుర సుందరిగా కనకదుర్గమ్మ
- ఇంద్రకీలాద్రిపై ఘనంగా ప్రారంభమైన దసరా శరన్నవరాత్రులు
- తొలిరోజు బాలాత్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ
- అమ్మవారి దర్శనానికి తెల్లవారుజాము నుంచే బారులు తీరిన భక్తులు
- పది రోజుల పాటు పది అలంకారాల్లో భక్తులకు కనువిందు చేయనున్న దుర్గమ్మ

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 11 :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. నేటి నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు - మిగతా 2 లో

## పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు




- కీలక ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ సర్కార్
- పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీవో జారీ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కలిపి 50 శాతం మించకూడదని స్పష్టీకరణ
- మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వార్డు సభ్యుల స్థానాలకు రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు
- సుప్రీంకోర్టు 'ట్రిపుల్ టెస్ట్' ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేసిన సర్కార్
- డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులకు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 11 :** ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి - మిగతా 2 లో

## గిరిజనుల అభివృద్ధే లక్ష్యం అడవి తల్లి బాట 2.0కు శ్రీకారం

- 1946 కి.మీ రోడ్ల నిర్మాణం
- అభివృద్ధికి దూరమైన గిరిజన కుటుంబం ఉండొదన్న పవన్ కళ్యాణ్
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలవరం జిల్లాలో పర్యటిస్తున్నారు
- ఈ క్రమంలోనే రంపచోడవరం మండలం కాకవాడలో అడవి తల్లి బాట 2.0 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు
- గిరిజన గ్రామాల అభివృద్ధిపై పవన్



**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 11 :** రహదారి లేని గిరిజన గ్రామం ఉండకూడదనేది తన కోరికని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పోలవరం జిల్లా ఏర్పాటయ్యాక తొలిసారి పర్యటనకు వచ్చిన ఆయనకు గిరిజనులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిజనులు తయారు చేసిన అటవీ ఉత్పత్తులు, మార్కెటింగ్ సదుపాయాల గురించి పవన్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గిరిజన గ్రామాల్లో అమలు చేస్తోన్న పలు పథకాల ప్రగతిని ఉప ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.ఈ క్రమంలోనే రాకోట గ్రామంలోని గిరిజనులతో పవన్ కళ్యాణ్ మాటా-మంతి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాకోటను రెవెన్యూ గ్రామంగా మార్చాలని గ్రామ ప్రజలు కోరారు. గిరిజనులు ప్రస్తావించిన పలు సమస్యలను నెరవేర్చుతామని పవన్ వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని ఓ గిరిజన మహిళ ఆయనకు సూచించింది. మీరు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొంది.ఆ తర్వాత పవన్ కళ్యాణ్ కాకవాడలో అడవి తల్లి బాట 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన గ్రామాలకు రూ.2052 కోట్లతో రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. తద్వారా 1341 గిరిజన ఆవాసాలకు 1946 - మిగతా 2 లో

తొలివార్త
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com

# సంపాదకీయం

## సరళీకరణేనా..?

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో మరో విడత సంస్కరణల పేరిట జీఎస్టీ కౌన్సిల్ తన 57వ సమావేశంలో కొన్ని కీలక ప్రతిపాదనలు చేసింది. దేశంలో జీఎస్టీని ప్రవేశపెట్టినప్పుడు ఏ ఆదర్శాలూ ఆశయాలూ చెప్పుకున్నామో వాటికి అనుగుణంగా ఈ సరికొత్త చర్యలు ఉన్నాయంటూ వీటి సమర్థకులు సంతోషిస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది ఇప్పుడు దేశంలో సర్వత్రా వినిపిస్తున్న మంత్రం కనుక, తీసుకున్న ఈ నిర్ణయాల్లో అత్యధికం వ్యాపారవర్గాలు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నదానికి అనుగుణంగా, వారికి అనుకూలమైనవిగా ఉండటం సహజం. జీఎస్టీ అధికారుల చేతిలో ఉన్న అరెస్టు అధికారాలను రద్దుచేయడం వ్యాపారులకు కచ్చితంగా ఉపశమనం కలిగించే చర్య. పన్ను వివాదం దర్యాప్తు దశలో ఉన్నప్పుడు చెల్లింపుదారుకు అరెస్టు భయంలేకుండా ఉంటుంది. నిర్దిష్ట సమాచారం ఉన్నప్పుడు మాత్రమే వాహనాలను ఆపి చెక్‌చేయాలన్న నియమం కూడా రాబోతున్నది కనుక, అనుమానం ఉన్నా లేకున్నా ఎక్కడపడితే అక్కడ సరుకును ఆపి తనిఖీలు చేయడానికి కూడా అధికారులకు ఇక అధికారాలు ఉండవు. సరుకుల స్వాధీనం కూడా వాటి ఆరంభంలోనో, చివరిలోనో జరగాలన్న మరో వెసులుబాటువల్ల వాహనాలు మధ్యదారి అంతా నిర్భయంగా సాగిపోవచ్చు. నేరవిచారణ చేపట్టాలంటే పన్ను ఎగవేత ఐదుకోట్లు దాటాలంటూ ప్రస్తుతం ఉన్న పరిమితిని ఏకంగా ఐదురెట్లు పెంచడం కూడా వ్యాపారులకు ఊరట కలిగించేదే. అత్యధికశాతం క్లెయిమ్స్‌ను సత్వరమే పరిష్కరించి, మూడురోజుల్లోనే రిఫండ్ అందేట్టు చేయడం కూడా వారికి ఉపశమనం కలిగించేదే. రిఫండ్ ప్రక్రియలను వేగవంతం చేయడం వంటివి ప్రధానంగా చిరువ్యాపారులకు పెద్ద ఊరట. చిన్నచిన్న పొరపాట్లు అని పాలకులు, వ్యాపారులు భావిస్తున్నవన్నిటిపైనా ఇకపైన మహా అయితే జరిమానాలు ఉంటాయేమో తప్ప అంతకుమించిన చర్యలేమీ ఉండవు. అత్యధికశాతం కేసుల్లో ఆ జరిమానా పరిమాణం కూడా మూడోవంతుకు తగ్గిపోబోతోంది. వ్యాపార నిర్వహణను మరింత సరళం, సులభం చేసేందుకు ఈ ప్రతిపాదనలు ఉపకరిస్తాయనీ, వ్యాపారవర్గాలు, పన్నుచెల్లింపుదారులపై నమ్మకమే ఈ సంస్కరణలకు ప్రాతిపదిక అనీ ఆర్థికమంత్రి అంటున్నారు. ప్రక్రియల పరంగా 99శాతం సవాళ్ళను పరిష్కరించిన ఈ కొత్తతరం జీఎస్టీ సంస్కరణలు కేంద్రానికీ, రాష్ట్రాలకు కూడా సుస్థిర ఆదాయాన్ని తెచ్చిపెడతాయని ఆమె హామీ ఇస్తున్నారు. వచ్చే ఏడాది నుంచి అమల్లోకి రాబోతున్న ఈ సంస్కరణల వెనుక, ఏడు రాష్ట్రాల ఎన్నికల ప్రభావం కూడా ఉన్నదని, వాటిలో ప్రధానంగా పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు ఉన్నాయని కొందరు వక్రభాష్యాలు కూడా చెబుతున్నారు. కఠినమైన పన్ను విధానాలతో ఇబ్బంది పడుతున్న వ్యాపారరంగానికి భారీ ఊరట కలిగించే ఈ చర్యలను ఇప్పటివరకూ జీఎస్టీ కౌన్సిల్ ఎందుకు ఉపేక్షించిందో తెలియదు కానీ, ఇదంతా సరళం చేయడం కాదు, ప్రక్రియలను బలహీనపరచి అధికారుల చేతులు కట్టివేయడమని కొందరి విమర్శ. కౌన్సిల్ ప్రతిపాదించిన కొన్ని చర్యలు వ్యాపారవర్గాల్లో నేరభయం తగ్గించి, మరిన్ని అడ్డుతోవలకు, ఎగవేతలకు అవకాశం ఏర్పరుస్తుందన్న వాదనలూ లేకపోలేదు. అరెస్టు అధికారాన్ని జీఎస్టీ అధికారులకు మొదట ఏ ఉద్దేశాలతో, లక్ష్యాలతో కల్పించారో, ఇప్పుడు అవే ఎందుకు పనికిరాకుండా పోయాయో, వాటిని ఇంతకాలం తరువాత ఏ ప్రాతిపదికన తొలగించారో తెలియదు. సులభతరం చేయడం పేరిట విధానాలను, నిబంధనలను బలహీనపరచకుండా జాగ్రత్తపడటం ముఖ్యం. గత ఏడాది సెప్టెంబర్ నుంచి అమలులోకి వచ్చిన తక్కువ జీఎస్టీ రేట్ల వల్ల ఎలాంటి ఆదాయ నష్టం జరగలేదని ఆర్థికమంత్రి ఒప్పుకున్నందుకు సంతోషించాలి. అప్పటివరకూ ఉన్న నాలుగుస్లాబులను రెండుగా కుదించడం వల్ల చాలా సరుకుల ధరలు తగ్గి సామాన్యుడికి కాస్తంత ఉపశమనం కలిగింది. ప్రజలే కాదు, వ్యాపారులు సైతం పలు రకాల స్లాబులతో తమకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వానికి ఏకరువుపెట్టారు. ఆహారపదార్థాలపై వివిధరకాల జీఎస్టీలు ఉండటంతో కష్టమర్లనుంచి తాము ఎదుర్కొంటున్న ఫిర్యాదులను కోయంబత్తూరుకు చెందిన ఒక హోటల్ వ్యాపారి ఆర్థికమంత్రికి వివరిస్తున్న వీడియో ఒకటి బయటకు పొక్కిన విషయం తెలిసిందే. క్రీమ్--బన్, స్వీట్లు--కారాలు మధ్య జీఎస్టీలో ఉన్న తేడాపాడాలను ఆయన ఎంతో చక్కగా వివరించారు. స్లాబుల హేతుబద్ధీకరణతో ఈ రకమైన సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం ఇప్పటికీ పెట్రోల్, డీజిల్‌ను మాత్రం జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు మాత్రం ససేమిరా అంటోంది. సామాన్యుడికి నేరుగా మేలు చేసే ఇటువంటి నిర్ణయాలు మరిన్ని జరిగినప్పుడే దానిని గుడ్ అండ్ సింపుల్ టాక్స్ అని పిలుచుకోవడానికి అతడికి మనసొప్పుతుంది, దాని ఆశయం కూడా నెరవేరుతుంది.




## పౌరులే లక్ష్యంగా దాడులు ఆమోదయోగ్యం కాదూ

**మొదటిపేజీ తరువాయి -** కొన్ని రోజులుగా రియాద్ విమానాశ్రయంపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. 'పౌరులపై దాడులను తక్షణమే నిలిపివేయాలి' అని ఆ ప్రకటనలో డిమాండ్ చేసింది. సౌదీ అరేబియా సార్వభౌమత్వాన్ని కాపాడుకునే విషయంలో ఆ దేశ ప్రజలకు, ప్రభుత్వానికి భారత్ అండగా నిలుస్తుందని తెలిపింది. ఈ ప్రాంతంలో వీలైనంత త్వరగా శాంతి, సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆకాంక్షించింది. ఈ దాడి వెనుక యెమెన్‌కు చెందిన ఇరాన్ మద్దతున్న హౌతీ తిరుగుబాటుదారుల హస్తం ఉందని సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు ఆరోపించాయి. మృతుల్లో సౌదీ, బంగ్లాదేశ్, పాలస్తీనా, అమెరికా, ఈజిప్ట్, జోర్డాన్, సిరియా, సూడాన్ పౌరులు ఉన్నారు. ఈ వారంలో రియాద్ విమానాశ్రయంపై ఇది మూడో దాడి కావడం గమనార్హం. దాడి కారణంగా శనివారం విమానాశ్రయ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేసి, విమానాలను దారి మళ్లించారు.

## ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా

**మొదటిపేజీ తరువాయి -** నిష్పక్షపాతంగా జరగాలన్న మంత్రి, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూడటం ఎన్నికల సంఘం బాధ్యత అని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్న క్రమంలో ఎన్ని ఓట్లు తొలగించారు వాటిలో అనర్హులైన వారి ఓట్లు ఎన్ని అర్హులైన వారి ఓట్లు పొరపాటున తొలగించారా అనే అంశాలపై స్పష్టమైన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఓట్ బచావో, దేశ్ బచావో నినాదంతో పోరాడాల్సిన అవసరం వచ్చిందని మంత్రి పొన్నం అన్నారు. "బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఇదే నా సవాల్. ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తా. తేదీ, సమయం చెప్పండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం ఇవ్వండి. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారు. హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు పోయాయి. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల ఓట్ల సవరణ పేరుతో తీసేశారు. ఓట్ల తొలగింపుపై రికార్డులను పరిశీలించి ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. ఓటర్ల జాబితాలో ఏమైనా తప్పులుంటే వాటిని సరిదిద్దుకుందాం. మా నాన్న పేరులో చిన్న తేడా చూపి, నా ఓటు తొలగించే ప్రయత్నం జరిగింది. ఎస్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారని మంత్రి పొన్నం ఆరోపించారు. తెలంగాణలోనే 70 లక్షల ఓట్లు, కేవలం ఒక్క హైదరాబాద్‌లోనే 40 లక్షల ఓట్లు పోయాయన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సమగ్ర ప్రక్షాళనను సరిగా చేయాలని, అంతేగానీ ఓటు కోసం కొట్లాడే వారిని దూషించడం తగదని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన వారికి అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు. సర్ ప్రక్రియపై కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు శనివారం తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్రంలోని ఓటరు జాబితా నుంచి పేరు డిలీట్ అయిన ఒక్క ఓటరునైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ముందుకు తీసుకురాగలరా అని ప్రశ్నించడంతో నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ దీటుగా స్పందించారు.

## డేటా సెంటర్ల ఏర్పాటులో వాటి భద్రత, గోప్యత కీలకం

**మొదటిపేజీ తరువాయి -** కీలక అంశాలని ఆయన వివరించారు. ఆదివారం హైదరాబాద్‌లో బిలియన్స్ ఏఐ సెంటర్)ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏఐ సాధనాలను ఉపయోగించేటప్పుడు అవి ఎంత బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాయో పరిశీలించాల్సి ఉందన్నారు. ఏఐ వినియోగంలో బాధ్యత, పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించుకోవడంతోపాటు దాని ద్వారా ఎదురయ్యే సవాళ్లపైనా దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. డిజిటల్ భద్రతకు ప్రాధాన్యమిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. సంప్రదాయ విద్యా విధానాలకు సాంకేతికతను జోడించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం కీలక మార్పులు తీసుకొస్తోందని అన్నారు. ఏఐ ఆధారిత పరిష్కారాలు విద్యార్థుల అభ్యాస ప్రక్రియను మరింత మెరుగుపరుస్తాయని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రాక్టీస్, లెర్నింగ్ కోసం ఎడ్యుకేషన్ టెక్నాలజీని వినియోగించుకోవడం సంతోషకరమని చెప్పారు. నీట్ పేపర్ లీక్ తర్వాత .. డేటా లీక్ అరికట్టాల్సిన అవసరం మరింత పెరిగిందని అన్నారు. ఇంపాక్ట్ -2025 సర్వే ప్రకారం.. ఎడ్యుకేషన్ టెక్నాలజీని ఉపయోగిస్తున్న పిల్లల్లో 77 శాతం మంది ప్రాక్టీస్, లెర్నింగ్ కోసం వినియోగిస్తున్నారని వివరించారు. విద్యా సంస్థల్లో ఎదురయ్యే సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు అందుబాటులోకి రావాల్సి ఉందని అన్నారు. డిజిటల్ వ్యవస్థల భద్రత, డేటా విశ్లేషణలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## గిరిజనుల అభివృద్ధే లక్ష్యం.. అడవి తల్లి బాట 2.0కు శ్రీకారం

**మొదటిపేజీ తరువాయి -** కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తనకు గిరిజన ప్రాంతాలపై మక్కువని చెప్పారు. అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో గిరిన గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గిరిజనులు ప్రకృతిని, సంస్కృతిని కాపాడుతారని పవన్ కల్యాణ్ వివరించారు. ఏడు దశాబ్దాలైనా కొన్నిచోట్ల రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు లేవన్నారు. కాన్పు కోసం గిరిజన మహిళలు డోలీల్లో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. పిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని వెల్లడించారు. గిరిజనుల అభివృద్ధి, మౌలిక సౌకర్యాల కోసం రహదారులు వేయించామని పేర్కొన్నారు. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. 1946 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణ లక్ష్యంతో ముందుకెళ్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రహదారి లేని గిరిజన గ్రామం ఉండకూడదనేది తన కోరికని స్పష్టం చేశారు. అభివృద్ధికి దూరమైన గిరిజన కుటుంబం



ఉండకూడదని తెలిపారు. ప్రకృతిని కాపాడుతున్న గిరిజన కుటుంబాలకు మెరుగైన జీవితం అందాలని చెప్పారు. అడవులను కాపాడే మీ హక్కులను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. అడవి తల్లి బాట గిరిజనుల బంగారు భవిష్యత్?కు బాసటని పవన్ అన్నారు. "రాష్ట్రంలో రూ.30,000ల కోట్లతో జల్‌జీవన్ పనులు చేస్తున్నాం. ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు వేయడమే లక్ష్యంగా పనులు చేపట్టాం. ఇప్పటికే 753 గిరిజన ఆవాసాలకు 1258 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం. పెండింగ్ రహదారులను మార్చి 2028 నాటికి పూర్తి చేస్తాం. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోయినా ఒప్పించి పనులు చేపట్టాం. గిరిజన గ్రామాలన్నింటికీ రోడ్లు వేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. స్థానిక ఎన్నికల్లో కూటమికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలి. స్థానిక ఎన్నికల్లో బలం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తాం. పార్టీ బతకాలని కాదు. వ్యవస్థ బతకాలనేదే నా ఆలోచన. పొత్తు ప్రకారం స్థానిక ఎన్నికల్లో జనసేన శ్రేణులు పోటీచేస్తాయి. స్థానికంగా బలంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయి. గతంలో సాధారణ ఎన్నికల్లో జనసేన చాలా త్యాగం చేసింది. ఇప్పుడు జనసేన నాయకులకు ప్రాధాన్యత పెంచేలా చర్యలు. కూటమి నేతలకు ప్రజలంతా సంపూర్ణ మద్దతిచ్చి గెలిపించాలని' పవన్ కల్యాణ్ కోరారు.

## పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు

**మొదటిపేజీ తరువాయి -** ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ కూటమి ప్రభుత్వం శనివారం నూతన మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించే మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని ఈ జీవోలో స్పష్టంగా పేర్కొంది. సుప్రీంకోర్టు, ఏపీ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు అనుగుణంగా ఈ నిబంధనను తప్పనిసరి చేసింది. ఈ మేరకు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ జీవో ఎంఎస్ నంబర్-251ను విడుదల చేశారు. రిజర్వేషన్ల ఖరారు కోసం సుప్రీంకోర్టు నిర్దేశించిన 'ట్రిపుల్ టెస్ట్' విధానాన్ని ప్రభుత్వం కచ్చితంగా పాటించింది. దీని కోసం గతంలో ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన సిఫార్సులకు ఆమోదం తెలిపింది. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ డేటా ఆధారంగా పట్టణ ప్రాంతాల్లో బీసీల జనాభాను గుర్తించి, వారి రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఈ రిజర్వేషన్లను కేటాయించినట్లు ప్రభుత్వం వివరించింది. రిజర్వేషన్ల కేటాయింపులో మొదట ఎస్టీలకు, ఆ తర్వాత ఎస్సీలకు, చివరగా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, వార్డు సభ్యుల స్థానాలకు రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు వర్తింపజేయనున్నారు. 2021లో అమలు చేసిన రిజర్వేషన్ సర్కిల్‌ను ఆధారంగా తీసుకుని తదుపరి రిజర్వేషన్లను ఖరారు చేయాలని ఆదేశించారు. అయితే, పునర్విభజన జరిగిన వార్డులలో మాత్రం రిజర్వేషన్ల సైకిల్ కొత్తగా ప్రారంభమవుతుందని జీవోలో పేర్కొన్నారు. గతంలో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోను హైకోర్టు నిలిపివేసిన నేపథ్యంలో, న్యాయపరమైన చిక్కులు లేకుండా తాజా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

## ఇంద్రకీలాద్రిపై దసరా శోభ

**మొదటిపేజీ తరువాయి -** పది రోజుల పాటు కనకదుర్గమ్మ పది రకాల విశేష అలంకారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజైన నేడు అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరి దేవిగా భక్తులను అనుగ్రహిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అలంకార ప్రాముఖ్యత విషయానికి వస్తే.. పండితుల ప్రకారం, బాలాత్రిపుర సుందరి దేవి అత్యంత శక్తివంతమైన దేవత. శ్రీచక్రంలోని ప్రథమ ఆవరణలో ఈమె కొలువై ఉంటుంది. బాల మంత్రాన్ని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. విద్యా ఉపాసకులకు ప్రప్రథమంగా ఈ మంత్రాన్నే ఉపదేశిస్తారు. బాలాత్రిపుర సుందరి అనుగ్రహం లభిస్తే మహాత్రిపుర సుందరి దేవి కటాక్షం సులభంగా సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జాగ్రత్, స్వప్న, సుషుప్తి అనే మూడు అవస్థలకు అధిదేవత కాబట్టే ఆమెను 'త్రిపుర' అని పిలుస్తారు. ఈ మూడు స్థితుల్లో మనలోనే ఉంటూ విశ్వాన్ని పరిపాలిస్తుందని భక్తుల నమ్మకం. శరన్నవరాత్రుల్లో బాలాత్రిపుర సుందరి దేవి దర్శనం సంపూర్ణ ఫలదాయకమని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు.

## పడవ ప్రమాదంలో 109 మంది మృతి

**మొదటిపేజీ తరువాయి -** మృతుల్లో 15 మంది చిన్నారులు కూడా ఉన్నారు. మరో 116 మందికి పైగా గల్లంతయ్యారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) ఆదివారం ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, అక్టోబర్ 8-9 మధ్య రాత్రి సమయంలో జిబౌటి నుంచి యెమెన్‌కు వలసదారులతో ఈ పడవ బయలుదేరింది. జిబౌటిలోని ఒబాక్ పోర్ట్ పట్టణానికి ఉత్తరాన ఉన్న గుహెరే సమీపంలోకి రాగానే పడవ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 109 మృతదేహాలను వెలికితీశారు. వీరిలో 52 మంది పురుషులు, 42 మంది మహిళలు, 15 మంది చిన్నారులు (తొమ్మిది మంది బాలికలు, ఆరుగురు బాలురు) ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రమాదం నుంచి 80 మందికి పైగా ప్రాణాలతో బయటపడగా, వారందరూ ఇథియోపియా జాతీయులని ఐఓఎం తెలిపింది. వీరిలో 64 మందికి ఒబాక్‌లోని తమ మైగ్రెంట్ రెస్పాన్స్ సెంటర్‌లో ఆశ్రయం కల్పించి, అవసరమైన సహాయం అందిస్తున్నట్లు పేర్కొంది. జిబౌటియన్ అధికారులు గల్లంతైన వారి కోసం గాలింపు మరియు సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. పడవ మునిగిపోవడానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై జిబౌటిలోని ఐఓఎం చీఫ్ ఆఫ్ మిషన్ అలెగ్జాండర్ కోయిసాక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఇది హృదయ విదారకమైన ప్రాణ నష్టం. గల్ఫ్ దేశాలకు చేరుకోవాలనే ఆశతో వేలాది మంది వలస జీవులు ప్రయాణించే ఈ మార్గంలో ఉన్న ప్రమాదాలకు ఈ ఘటన అద్దం పడుతోంది" అని ఆయన అన్నారు. ఐఓఎం మిస్సింగ్ మైగ్రెంట్స్ ప్రాజెక్ట్ ప్రకారం, 2025లోనే ఈ మార్గంలో 900 మందికి పైగా వలసదారులు మరణించడం లేదా గల్లంతవడం గమనార్హం.

## చెన్నైలో కొత్త మెట్రోకు పచ్చజెండా

**మొదటిపేజీ తరువాయి -** ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పూనమల్లి-వడపళని మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేడు కలిసి ప్రారంభించారు. పోరూర్ బైపాస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఇరువురు నేతలు జెండా ఊపి తొలి రైలు సర్వీసును ప్రారంభించారు. అనంతరం కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించి, అందులోని సౌకర్యాలను పరిశీలించారు. కారిడార్ 4లో భాగంగా సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో ఈ కొత్త మార్గాన్ని నిర్మించారు. 15 కిలోమీటర్ల పొడవున్న ఈ మార్గంలో మొత్తం 11 ఎలివేటెడ్ స్టేషన్లు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులో అత్యాధునిక సాంకేతికతను వినియోగించారు. ముఖ్యంగా, కొన్నిచోట్ల డబుల్ డెక్కర్ సెక్షన్‌ను నిర్మించడం ఈ మార్గం ప్రత్యేకత. అంతేకాకుండా భవిష్యత్తులో డ్రైవర్ అవసరం లేకుండానే రైళ్లను నడిపేందుకు వీలుగా ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది రైళ్ల రాకపోకలలో కచ్చితత్వాన్ని, భద్రతను పెంచుతుంది. ఈ కొత్త మెట్రో కారిడార్ అందుబాటులోకి రావడంతో చెన్నై పశ్చిమ శివారు ప్రాంతాలైన పూనమల్లి వంటి ఏరియాల నుంచి వడపళని వంటి నగర కేంద్ర ప్రాంతాలకు ప్రయాణం సులభతరం కానుంది. రోజూ ప్రయాణించే వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసిన వెంటనే ఈ మార్గంలో ప్రయాణికుల కోసం సాధారణ సర్వీసులను కూడా ప్రారంభించారు. తమిళనాడు పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ఈ కొత్త మెట్రో లైన్ చెన్నై నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

## ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్

**మొదటిపేజీ తరువాయి - ౧**

అవకాశాలు పెరిగాయని వివరించారు. తమిళనాడు అభివృద్ధికి అండగా ఉండటంతో పాటు విజయ్ ప్రభుత్వానికి చేయూత అందిస్తామన్నారు. చెన్నైలో రూ.13 వేల కోట్లకుపైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. 2014లో 5 నగరాలకే పరిమితమైన మెట్రో రైలు సేవలు ఇప్పుడు 25 నగరాలకు విస్తరించాయని గుర్తు చేశారు. ప్రభుత్వ అధినేతగా తన 25 ఏళ్ల సుదీర్ఘ సేవాకాలాన్ని ప్రస్తావించిన ప్రధాని మోదీ, ప్రజలు, సమాఖ్య విధానం పట్ల విశ్వాసం మరింత బలపడ్డాయని పేర్కొన్నారు. "దేశాన్ని బలోపేతం చేయాలంటే రాష్ట్రాలను బలోపేతం చేయడం అవసరం. అందుకే కేంద్ర ప్రభుత్వం తమిళనాడు వంటి రాష్ట్రాల్లో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' లేదా 'వోకల్ ఫర్ లోకల్' వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల వల్ల తమిళనాడుకు కూడా ప్రయోజనం చేకూరుతోంది. తమిళనాడు అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుంది. విజయ్ ప్రభుత్వానికి కేంద్రం చేయూత అందిస్తోంది. దేశ తయారీరంగం అభివృద్ధిలో తమిళనాడు పాత్ర ఎంతో ఉంది. తయారీ రంగంలో తమిళనాడు మిగతా రాష్ట్రాల కంటే ముందుంది. తమిళనాడు అభివృద్ధిని చూసి కేంద్రం గర్విస్తోంది. పరిశ్రమలు, రవాణారంగం హబ్‌గా తమిళనాడు తయారవుతోంది. రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం. తమిళనాడుకు వచ్చే ప్రాజెక్టుల వల్ల వేలమంది యువతకు ఉపాధి లభిస్తోంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా మారాం. రక్షణ పరికరాల తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తున్నాం. 12 ఏళ్లలో అనేక రంగాల్లో మార్పులు తెచ్చాం. తయారీ రంగంలో వృద్ధి వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయి. పార్టీలకు అతీతంగా తమిళనాడు నాయకత్వంతో తనకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. సంవత్సరాలు గడిచినా, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా, రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తన నిబద్ధత స్థిరంగా ఉందన్నారు. "ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరుణానిధి, జయలలితతో మాట్లాడే



అవకాశాలు చాలాసార్లు నాకు లభించాయి. నేను ప్రధానమంత్రి అయిన తర్వాత జయలలిత, పన్నీర్‌సెల్వం, పళనిస్వామి, ఎం.కె. స్టాలిన్‌లతో కలిసి పనిచేసే అవకాశం దక్కింది. ప్రభుత్వాలు మారినప్పటికీ, తమిళనాడును అభివృద్ధి చేయాలనే, ఇక్కడి ప్రజలకు సేవ చేయాలనే నా సంకల్పం మాత్రం అలాగే ఉంది. ఇప్పుడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌తో కలిసి ఈ ప్రయాణాన్ని ముందుకు సాగిస్తున్నాం." అని అన్నారు. అంతకుముందు 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. చెన్నై విమానాశ్రయంలో దిగిన ప్రధానికి గవర్నర్ అర్లేకర్, సీఎం విజయ్ ఘన స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ వెలుపల ప్రధాని కాసేపు రోడ్‌షో నిర్వహించి కార్యకర్తలకు అభివాదం చేశారు. అనంతరం 4వేల 900 కోట్లతో నిర్మితమైన చెన్నై మెట్రో ఫేజ్-2లోని పూనమల్లి-వడపళని మార్గాన్ని ప్రధాని ప్రారంభించారు. స్వయంగా చెల్లింపు చేసి టికెట్ తీసుకున్న మోదీ, పోరూర్ నుంచి పూనమల్లి బైపాస్ స్టేషన్ వరకు విజయ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 3వేల 700 కోట్లతో చీఎ-744, చీఎ-83 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. పలు రైల్వే లైన్లు సహా పోర్టుల సామర్థ్యాలను పెంచే ప్రాజెక్టులు, అలాగే ఆధునికీకరించిన 5 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఐఐటీ మద్రాస్‌లో సుధా గోపాలకృష్ణన్ బ్రెయిన్ సెంటర్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని, మనిషి మెదడుకు సంబంధించిన 3డి అట్లాస్ మిషన్‌ను, స్ట్రోక్ అట్లాస్‌ను ఆవిష్కరించారు. చెన్నైలోని జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ స్వర్ణోత్సవ వేడుకల్లోనూ ప్రధాని పాల్గొన్నారు.

## ఇక ప్రైమరీ స్కూళ్లలోనూ 'భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్' యూనిట్లు

**మొదటిపేజీ తరువాయి -** పాఠశాలల్లో 'భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్' యూనిట్లను ప్రవేశపెడుతోంది. గతంలో కేవలం ఉన్నత పాఠశాలలకే పరిమితమైన ఈ కార్యక్రమాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి చిన్న వయస్సు విద్యార్థులకు కూడా విస్తరిస్తున్నారు. ఈ ఏడాది మొత్తం 3,253 పాఠశాలల్లో బీఎస్‌జీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో 79 ప్రాథమిక పాఠశాలలు, 26 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం ఇటీవల సమగ్ర శిక్ష, పీఎంశ్రీ పథకాల కింద రూ.22.27 కోట్లను మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ఉపాధ్యాయులు, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగిస్తారు. అలాగే యూనిఫాంలు, బూట్లు సమకూర్చడంతో పాటు ఇతర అవసరాలను తీర్చడానికి వినియోగిస్తారు. ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు శిక్షణ ఈ నెలలోనే ప్రారంభం కానుంది. ఆసక్తి గల విద్యార్థులను ఈ నెలాఖరులోగా గుర్తించి వారి యూనిఫాం, బూట్ల కొలతల వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారులకు సమర్పించాలని విద్యాశాఖ ఉపాధ్యాయులను ఆదేశించింది. గత విద్యా సంవత్సరంలో 824 ప్రభుత్వ పాఠశాలల్లో బీఎస్‌జీ యూనిట్లు కొత్తగా ప్రవేశపెట్టారు. 2026-27 సంవత్సరానికి గానూ మరో 1,200 ప్రభుత్వ పాఠశాలల్లో వీటిని ప్రవేశపెట్టాలని మొదట లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 3,253 పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి అనుమతినిచ్చింది. వీటిలో రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో అత్యధిక సంఖ్యలో ఉన్న పాఠశాలల్లో బీఎస్‌జీ యూనిట్లు ప్రారంభం కానున్నాయి. ప్రతి యూనిట్‌లో 11 నుంచి 17 ఏళ్ల వయస్సు గలవారు మొత్తం 32 మంది విద్యార్థులు ఉంటారు. వీరిలో 16 మంది బాలురు, 16 మంది బాలికలు ఉంటారు. అలాగే కబ్స్, బుల్‌బుల్ యూనిట్‌లో 11 ఏళ్లలోపు పిల్లలు 24 మంది ఉంటారు. ఈ యూనిట్లలో చేరే మొత్తం విద్యార్థుల సంఖ్య లక్షకు చేరుకుంటుందని బీఎస్‌జీ రాష్ట్ర కమిషనర్ నవీన్ నికోలస్ తెలిపారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శనివారం బీఎస్‌జీ కోసం రూపొందించిన కొత్త వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విభాగం కార్యదర్శి అయిన నవీన్ నికోలస్ రాష్ట్రంలోని సంస్థ కార్యకలాపాలు, పురోగతి గురించి గవర్నర్‌కు వివరించారు. గత ఏడాది 1,492 ప్రాంతాల్లో బీఎస్‌జీ యూనిట్లు ఉండగా, ప్రస్తుతం 3,253 పాఠశాలల్లో



కొత్త యూనిట్లను ప్రారంభిస్తున్నామని, దీనివల్ల ఇందులో పాల్గొనే విద్యార్థుల మొత్తం సంఖ్య 1.28 లక్షలకు చేరుతుందని ఆయన పేర్కొన్నారు. దోమల్‌గూడలోని బీఎస్‌జీ రాష్ట్ర కార్యాలయంలో సౌందర్యీకరణ, ఇతర అభివృద్ధి పనుల కోసం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకరించారని పేర్కొన్నారు. దీనికోసం సింగరేణి సంస్థ తన సీఎస్ఆర్ పథకం కింద రూ. 2.50 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. కొంపల్లిలోని బీఎస్‌జీ శిక్షణా కేంద్రంలో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించడానికి దోమల్‌గూడలో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేయడానికి గవర్నర్‌ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ పాల్గొన్నారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
తెలుగు దిన పత్రిక
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com
సోమవారం 12 - 10 - 2026

# దసరా సెలవుల్లో పిల్లల బిజినెస్ ప్రయోగం!

**బోడుప్పల్‌లో విద్యార్థుల వినూత్న ప్రయత్నం**



**మేడిపల్లి, అక్టోబర్ 11 ( తొలివార్త ):** చదువుతోపాటు జీవిత పాఠాలు, వ్యాపార మెలకువలు నేర్చుకోవాలనే ఉద్దేశంతో పల్లవి మోడల్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న బి. రిషి వాసు దీప్ తన స్నేహితులతో కలిసి దసరా సెలవుల్లో శాంతివనం పార్కు సమీపంలో చిన్న వ్యాపార ప్రయత్నం చేస్తున్నాడు.పిల్లలు సెలవుల్లో ఖాళీగా గడపకుండా, చిన్నతనం నుంచే బాధ్యతలు, ఆత్మవిశ్వాసం, వ్యాపార నైపుణ్యాలు అలవర్చుకోవాలనే తండ్రి ఆలోచన ఈ ప్రయత్నానికి స్ఫూర్తిగా నిలిచింది. ఈ వినూత్న ప్రయత్నం శాంతివనం పార్కు వాకర్స్‌ను ఆకర్షిస్తోంది. పిల్లలకు చదువుతోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్, వ్యాపార మెలకువలు నేర్పిస్తే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందడమే కాకుండా, సొంతంగా వ్యాపారాలు ప్రారంభించి మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. చిన్న వయసులోనే మంచి ఆలోచన.. భవిష్యత్తులో గొప్ప విజయానికి పునాది!.

## ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ, అక్టోబర్ 11 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్‌పురం గ్రామానికి చెందిన శ్యామల ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎలిమినేటి జంగారెడ్డి స్పందించి, మృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. ఆయన సూచనల మేరకు ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు పైల్వాన్‌పురం గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కష్టసమయంలో తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబ అవసరాల నిమిత్తం ఫౌండేషన్ తరఫున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఎస్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ వేడుకలు

**25 ఏళ్లుగా ప్రజలకు కంటి వైద్య సేవలు**







**కాప్రా, అక్టోబర్ 11 ( తొలివార్త ):** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్--మీరిపేట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంఎస్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి 25వ వార్షికోత్సవం (సిల్వర్ జూబ్లీ) వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కాప్రా సర్కిల్ పరిధిలోని రాధిక థియేటర్ సమీపంలో ఉన్న స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు లయన్స్ క్లబ్ మాజీ అంతర్జాతీయ డైరెక్టర్ డాక్టర్ గట్టమనేని బాబు రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ లయన్ ఏ. అమర్‌నాథ్ రావు, జిల్లా గవర్నర్ లయన్ కల్లెం కృష్ణారెడ్డి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఎంఎస్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి గత 25 ఏళ్లుగా ప్రజలకు కంటి వైద్య సేవలందిస్తూ, కంటి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తోంది. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ అనుబంధ సంస్థగా సేవలందిస్తున్న ఈ ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ట్రస్ట్ ఛైర్మన్ లయన్ చింతల రాంచందర్, కార్యదర్శి లయన్ పోలాస రమేశ్, కోశాధికారి లయన్ ఎస్. ఆంజిరెడ్డితో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత మెరుగైన కంటి వైద్య సేవలందించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## చక్రిపురంలో టీ20 మండీ బిర్యానీ సెంటర్ ప్రారంభం

**యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**కాప్రా, అక్టోబర్ 11 ( తొలివార్త ):** చక్రిపురం చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ20 మండీ బిర్యానీ సెంటర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు. నూతనంగా వ్యాపారాన్ని ప్రారంభించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపారాల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐఎన్ కాలనీలో వైభవంగా దుర్గామాత ప్రతిష్ట..



**మేడిపల్లి, అక్టోబర్ 11 ( తొలివార్త ):** దుర్గా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మేడిపల్లి పరిధిలోని ఎన్ఐఎన్ కాలనీలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కాలనీలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మూడో సంవత్సరం అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదమంత్రాలు, పూజా కార్యక్రమాల నడుమ అమ్మవారిని ప్రతిష్టించడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హోమాలు, అన్నదాన కార్యక్రమాలతో పాటు పలు ధార్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గంగపుత్ర సంఘం ప్రతినిధులు వెల్లడించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## బాచుపల్లిలో దుర్గామాతను దర్శించుకున్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 11 ( తొలివార్త ):ప్రతి నిధి.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎన్ ఎస్ యు ఐ నాయకులు గోంగుల నవీన్ ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో మొదట్టి రోజు బాల త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చీట్ల దివాకర్, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు వేలాదిగా తరలివచ్చిన ఆడపడుచులు

**15 అడుగుల భారీ బతుకమ్మకు హారతి ఇచ్చి పూజించిన కోమటిరెడ్డి లక్ష్మి**

**మునుగోడు, అక్టోబర్ 11 ( తొలివార్త ):** తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు ఆదివారం సాయంత్రం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగాయి. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు నియోజకవర్గం నలుదిక్కుల నుండి వేలాది మంది మహిళలు తమ కుటుంబాలతో కలిసి తరలివచ్చి ఆడిపాడారు.మునుగోడులోని క్యాంపు కార్యాలయం నుండి నియోజకవర్గ మహిళలతో కలిసి బతుకమ్మలతో వేడుకల ప్రాంగణానికి చేరుకున్న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి వేదమంత్రాలతో పూజలు చేసి15 అడుగుల భారీ బతుకమ్మకు హారతిచ్చి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారితో కలిసి వేడుకలను ప్రారంభించారు.గుమ్మడి పూలు,తంగేడు పూలు,గునుగు పూలు,బంతి పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల మధ్య, మహిళల ఆటపాటలతో,జానపద గీతాల నడుమ మునుగోడు గడ్డపై బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ."బతుకమ్మ అంటే కేవలం పూల పండుగ మాత్రమే కాదు,ఇది మన తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక.మహిళల ఐక్యతకు,కుటుంబాల సంతోషానికి,తెలంగాణ అస్తిత్వానికి ప్రతిరూపం.ఈ బతుకమ్మ పండుగ మన మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని,ప్రతి ఆడపడుచుఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.నాటి పల్లె పాటల నుండి నేటి డీజే పాటల వరకు ప్రతి బతుకమ్మ పాటకు





మహిళలతో కలిసి లక్ష్మి బతుకమ్మ ఆడారు.

**రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్**

బతుకమ్మ ఆడే ప్రతి మహిళ వద్దకు వెళ్లి ఆత్మీయంగా పలకరించారు.తమ అభిమాన నాయకున్ని దగ్గరగా చూసిన మహిళలు ఆనందంగా పలకరించారు.అనంతరం బతుకమ్మ ఆడి అలసిన మహిళలకు కడుపునిండా భోజన ఏర్పాట్లు చేయడంతో ప్రతి



ఒక్కరూ భోజనాలు చేసి తమ గృహాలకు తరలివెళ్లారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలతో పాటు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# స్నేక్ క్యాచర్ ఆమేర్ సేవలను ప్రభుత్వం గుర్తించాలి

**పాములు పట్టడంలో ప్రత్యేక శిక్షణ పొందిన**

**ఆమేర్ సేవలు అభినందనీయం**

**సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్**

**భువనగిరి, అక్టోబర్ 11 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అర్బన్ కాలనీకి చెందిన మహ్మద్ ఆమేర్ గత ఆరేళ్లుగా పాములను పట్టుకుంటూ ప్రజలకు సేవలందిస్తున్నారు. పాముల వల్ల ప్రజలకు ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ, వాటిని సురక్షితంగా పట్టుకొని అటవీ శాఖ అధికారులకు అప్పగిస్తున్న ఆమేర్ సేవలను ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. ఆదివారం ఆమేర్‌తో కలిసి మీడియాతో మాట్లాడిన కొడారి వెంకటేష్, పాములను పట్టడంలో ప్రత్యేక శిక్షణ పొందిన ఆమేర్ సేవలను అభినందించారు. భువనగిరి పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో ఎక్కడైనా పాము కనిపించిందని సమాచారం అందగానే ఆమేర్ వెంటనే అక్కడికి చేరుకొని పామును పట్టుకుని సురక్షితంగా అటవీ శాఖ అధికారులకు అప్పగిస్తున్నారని తెలిపారు. ఆయన సేవల వల్ల ప్రజల్లో పాముల పట్ల నెలకొన్న భయాందోళనలు తగ్గడంతో



పాటు పాముల కారణంగా సంభవించే ప్రమాదాలను నివారించేందుకు సహాయపడుతున్నారని పేర్కొన్నారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన ఆమేర్‌కు తల్లి, ఒక సోదరుడు ఉన్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వహించేందుకు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూనే, పాము కనిపించిందని ఎవరైనా ఫోన్ చేస్తే వెంటనే అక్కడికి వెళ్లి తన సేవలను అందిస్తున్నారు. పాములను చూసి ప్రజలు భయపడుతున్న సమయంలో వారికి ధైర్యం చెబుతూ, పాములను సురక్షితంగా పట్టుకోవడంలో తన నైపుణ్యాన్ని చాటుకుంటున్నారు. ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా ఆరేళ్లుగా ఉచితంగా ప్రజలకు సేవలందిస్తున్న ఆమేర్‌ను ప్రభుత్వం గుర్తించి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కొడారి వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులను ప్రోత్సహించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. పాము కనిపిస్తే సంప్రదించండి: మహ్మద్ ఆమేర్ --- 9347639951. పాము కనిపించినప్పుడు ప్రజలు దాని దగ్గరకు వెళ్లకుండా సురక్షిత దూరంలో ఉండాలని, దానిని స్వయంగా పట్టుకోవడానికి ప్రయత్నించవద్దని సూచించారు. శిక్షణ పొందిన వ్యక్తుల సహాయం తీసుకోవాలని కోరారు.పునరుక్తులను తగ్గించి సంక్షిప్తం చేయండి

# హైకోర్టులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో సామాజిక న్యాయం పాటించాలి

**బీసీ న్యాయవాదుల సంఘం తీర్మానం**

**హైదరాబాద్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** ఈ రోజు హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన బీసీ న్యాయవాదుల సంఘం సమావేశంలో, దేశంలోని హైకోర్టులు మరియు సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల నియామకాల్లో సామాజిక న్యాయానికి ప్రాధాన్యత కల్పించాలని సంఘం తీర్మానించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ, మహిళ వర్గాలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా న్యాయవ్యవస్థలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషిస్తున్నందున, సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయమూర్తుల నియామకాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడం అవసరమని సంఘం అభిప్రాయపడింది. న్యాయవ్యవస్థలో సామాజిక వైవిధ్యం పెంపొందించడం, అణగారిన మరియు వెనుకబడిన వర్గాలకు న్యాయవ్యవస్థలో తగిన అవకాశాలు కల్పించడం ద్వారా రాజ్యాంగం ఆశించిన సామాజిక న్యాయ లక్ష్యాలను సాధించవచ్చని సమావేశం




పేర్కొంది. ఈ మేరకు సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని భారత రాష్ట్రపతికి మరియు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు పంపించాలని బీసీ న్యాయవాదుల సంఘం నిర్ణయించింది. న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే దిశగా సంబంధిత రాజ్యాంగ సంస్థలు, ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశాన్ని బీసీ లాయర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తలకొక్కుల రాజుగారు, జనరల్ సెక్రటరీ పొన్నం దేవరాజ్ గౌడ్ గారు, వైస్ ప్రెసిడెంట్ పూస మల్లేశం గారు, జెల్లా లింగన్న గారు సామాజిక కార్యకర్త, ట్రెజరర్ రాహుల్ గారు, జాయింట్ సెక్రెటరీ అవినాష్ యాదవ్ గారు నిర్వహించారు మిగతా సీనియర్ అడ్వకేట్స్ జూనియర్ అడ్వకేట్ జి పీస్ ఏజిపి స్టాండింగ్ కౌన్సిల్స్ ఎక్స్ ప్రెసిడెంట్ మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 11 ( తొలివార్త ):ప్రతి నిధి.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బౌరంపేట్ డివిజన్ లోని ఇందిరమ్మ కాలనీ లోని పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేడు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని, ప్రజా ప్రభుత్వం పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి,బౌరంపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్కల విజయ్ గౌడ్, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, సీనియర్ నాయకులు నర్సారెడ్డి వీరారెడ్డి, నర్సారెడ్డి బాల్ రెడ్డి, దమ్మగారి వెంకటరెడ్డి,దుండిగల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, జిల్లా ఫిషర్మన్ కాంగ్రెస్ చైర్మన్ పోచి మహేష్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సాల్మన్ రాజు, బౌరంపేట్ ఎస్సీ సెల్ చైర్మన్ చింతకింది సురేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారిలో కూరపాటి జయకుమార్, దైవమణి,గంట శ్రీనివాస్, విశ్వనాథ్, రాజు, ప్రకాష్, భక్తవత్సల రెడ్డి, వెంకటేష్,గౌసుద్దీన్,శ్రీనివాస్, గంగాధర్, అనిల్, భాస్కర్, అనిల్ కుమార్, శంకర్, గణపతి అఖిల్, విశ్వనాథ్, వరలక్ష్మి, నాగలక్ష్మి, అఖిల్ తదితరులు ఉన్నారు.

## మాజీ సైనికులను సత్కరించిన జె కె శేఖర్ యాదవ్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 11 ( తొలివార్త ):ప్రతి నిధి.** ఈరోజు సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా ఉదయం హుడా పార్క్ లో కెప్టెన్ భీమయ్య కి మరియు బిజెపి ఎక్స్ సర్వీస్ మెన్ రాష్ట్ర సెల్ కన్వీనర్ శ్రీనివాసరావు కి మరియు వారి బృందానికి జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శాలువాలతో వారిని సన్మానించినారు. శేఖర్ యాదవ్ మాట్లాడుతూ సైనికులు యొక్క సేవలకు మనం వెలకట్టలేము బార్డర్లో వారి ప్రాణలను ఫణంగా పెట్టి మన దేశ రక్షణ మన ప్రారక్షణ కోసం వారు ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి కుటుంబాన్ని పిల్లలను వదిలిపెట్టి ఈ యొక్క దేశ భద్రత ముఖ్యమని విధులు నిర్వహిస్తారు. ఆ విధుల్లో అమరులైన వారు ఎంతో మంది ఉన్నారు కాబట్టి వారి రుణం మనం తీర్చుకోలేనిది అందుకే ఈ దేశానికి వెన్నెముకలనటువంటి ఇద్దరు జై జవాన్ జై కిసాన్ అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు వివిధ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు. మరియు రాష్ట్ర ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ కన్వీనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారి మిత్రబృందంతో భీమయ్య కి సత్కరించి వారి సేవలు కొనియాడారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ "కౌసర్ హాస్పిటల్" యాజమాన్యం మంచి పేరు గడించాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 11 ( తొలివార్త ): ప్రతి నిధి.** ఈరోజు 129 – సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "కౌసర్ హాస్పిటల్" ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ "కౌసర్ హాస్పిటల్" యాజమాన్యం మంచి పేరు గడించాలి. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ వాహేద్, డాక్టర్ షాకినా కాసర్, మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, జగన్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పలు డివిజన్లకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్‌లో బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ



**నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 11 ( తొలివార్త ):** పోతంగల్‌లో సార్వజనిక్ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. నవరాత్రుల ప్రారంభం సందర్భంగా అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నవరాత్రుల ప్రారంభంతో పలువురు భక్తులు భక్తిమాలలు ధరించి అమ్మవారిని ఆరాధించారు. పూజా కార్యక్రమాలు భక్తి వాతావరణంలో కొనసాగాయి. అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని భక్తులు ప్రార్థించారు. సార్వజనిక్ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు 9వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో సుదాం శంకర్, వెంకటేష్, సంతోష్ పటేల్, గంధపు పవన్, గంగాధర్, జంగయ్య సాయిలు, పుల్కంటి సాయిలు, సిర్పూర్ గజానన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

తొలివార్త
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com
సోమవారం 12 - 10 - 2026

# దసరా సెలవుల సందర్భంగా మండల ప్రజలకు, పిల్లలకు పోలీసుల సూచనలు...

## పోలీస్ శాఖ తరపున ప్రజలకు విజ్ఞప్తి...

## బూర్గంపాడు ఎస్పై మేడ ప్రసాద్...

**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 11 ( తొలివార్త ):** దసరా సెలవుల నేపథ్యంలో గ్రామస్తులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు క్రింది జాగ్రత్తలు పాటించాలి.

**గ్రామస్తులకు సూచనలు:**

దసరా పండుగను ప్రశాంతంగా, సంతోషంగా, సోదరభావంతో జరుపుకోవాలి. గ్రామంలో ఎలాంటి గొడవలు, వాగ్వాదాలు, ఘర్షణలకు తావివ్వకూడదు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేటప్పుడు విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలి,ఇంటి భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, పండుగల సందర్భంగా కుల, మత విభేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలి. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, ఇతరులను రెచ్చగొట్టే పోస్టులు, నిర్ధారణ కాని సమాచారాన్ని



ప్రచారం చేయకూడదు. పిల్లలకు మరియు విద్యార్థులకు సూచనలు

దసరా సెలవుల్లో పిల్లలు చెరువులు, బావులు, కాలువలు వంటి నీటి ప్రదేశాల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదు. రోడ్లపై ఆటలు ఆడకూడదు, రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా చూసి జాగ్రత్తగా దాటాలి. తల్లిదండ్రులకు తెలియకుండా దూర ప్రాంతాలకు వెళ్లకూడదు. తెలియని వ్యక్తులు ఇచ్చే ఆహారం, బహుమతులు తీసుకోకూడదు. వారి వెంట వెళ్లకూడదు. బాణసంచా కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే కాల్చాలి. ప్రమాదకరమైన పద్ధతుల్లో బాణసంచా ఉపయోగించకూడదు. మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ ఉపయోగించేటప్పుడు అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదు. చిన్న పిల్లలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి,

**ముఖ్యంగా గుర్తుంచుకోవాలి:**

ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే 112 అత్యవసర సహాయ నంబర్‌కు ఫోన్ చేయాలి. బతుకమ్మలు గోదావరి, వాగులు, లలో వదిలేటప్పుడు చిన్నపిల్లలను దగ్గరకు తీసుకువెళ్లొద్దు వారి పట్ల జాగ్రత్త వహించాలి,దసరా పండుగను ప్రతి ఒక్కరూ సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీస్ శాఖ కోరుతోంది.

**బూర్గంపాడు ఎస్పై మేడ ప్రసాద్**

# మునుగోడు మెగా బతుకమ్మ సంబరాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి**

**కో-ఆప్షన్ నెంబర్ బాబా షరీఫ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన మహిళలు**

**చౌటుప్పల్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న మెగా బతుకమ్మ సంబరాలకు చౌటుప్పల్ మున్సిపాలిటీ 20వ వార్డు బంగారిగడ్డ నుండి కో ఆప్షన్ నెంబర్ ఎండి బాబా షరీఫ్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.ఆదివారం సాయంత్రం 20వ వార్డు బంగారిగడ్డ నుండి 2 వాహనాల్లో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో, బతుకమ్మలతో మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి బయలుదేరారు.ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ యండి బాబా షరీఫ్,షాదీఖానా చైర్మన్ యండి కరీంలాల్,మాజీ షాదీఖానా చైర్మన్ యండి ఎజాజ్ పాషా పాల్గొని మహిళలను ఉత్సాహపరిచి జెండా ఊపి వాహనాలను మునుగోడుకు తరలించారు.ఈ సందర్భంగా కో-ఆప్షన్ మెంబర్ బాబా షరీఫ్ మాట్లాడుతూ. .మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతికి అద్దం పడుతున్నాయి.20వ వార్డు బంగారిగడ్డ నుండి మా ఆడబిడ్డలు అక్కడికి వెళ్లి సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది.వార్డు మహిళలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో 20వ వార్డుకు చెందిన మహిళలు,కాలనీ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబురంలో 20వ వార్డు మహిళల సందడి

**మునుగోడుకు తరలిన బంగారిగడ్డ ఆడబిడ్డలు**

**20వ వార్డు కౌన్సిలర్ హన్నుబాయ్ ఆధ్వర్యంలో భారీగా తరలింపు**

**చౌటుప్పల్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలు మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో కోలాహలంగా సాగుతున్నాయి. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మెగా బతుకమ్మ సంబరాలకు చౌటుప్పల్ మున్సిపాలిటీ 20వ వార్డు బంగారిగడ్డ నుండి మహిళలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఆదివారం సాయంత్రం 20వ వార్డు కౌన్సిలర్ యండి హన్నుబాయ్ ఆధ్వర్యంలో బంగారిగడ్డ కాలనీలోని మహిళలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో మునుగోడుకు తరలించారు.సంప్రదాయ పట్టు చీరల్లో,చేతుల్లో రంగురంగుల బతుకమ్మలతో మహిళలు ఉత్సాహంగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ వైస్ చైర్మన్ యండి వహీద్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.మహిళల భద్రత,వారి రాకపోకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కౌన్సిలర్ హన్నుబాయ్ స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ హన్నుబాయ్



మాట్లాడుతూ “తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను మా 20వ వార్డులో ఘనంగా జరుపుకుంటున్నాము. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యత,సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయం. మా బంగారిగడ్డ నుండి 50 మందికి పైగా మహిళలు మునుగోడు సంబరాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది” అని అన్నారు. కాంగ్రెస్ వైస్ చైర్మన్ వహీద్ మాట్లాడుతూ “మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. 20వ వార్డు నుండి




మహిళలు పెద్ద ఎత్తున వెళ్లడం వార్డులో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది” అన్నారు.అనంతరం మునుగోడులో జరిగిన మెగా బతుకమ్మ వేడుకల్లో బంగారిగడ్డ మహిళలు ఆటపాటలతో అలరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు కాంగ్రెస్ నాయకులు,యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో రూ.50 లక్షలతో నూతన గొర్రెల మార్కెట్ యార్డ్

**మున్సిపల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభ**

**చౌటుప్పల్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో రూ.50 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గొర్రెల-మేకల మార్కెట్ యార్డ్ సంతను మున్సిపల్ చైర్మన్ మునుగోడు పావని రమేష్ గౌడ్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు.వలిగొండ రోడ్డులో శివాలయం పక్కన అన్ని వసతులతో ఈ నూతన మార్కెట్ యార్డ్ ను మున్సిపాలిటీ నిర్మించింది.ఈ సందర్భంగా చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ... “చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఇప్పటివరకు గొర్రెల సంతకు సరైన వసతులు లేక పెంపకందారులు,కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వారి ఇబ్బందులను గుర్తించి,రూ.50 లక్షలతో అన్ని హంగులతో ఈ నూతన గొర్రెల-మేకల మార్కెట్ యార్డ్ ను నిర్మించాం.గొర్రెల-మేకల పెంపకందారులు ఈ మార్కెట్ యార్డ్ ను సద్వినియోగం చేసుకోవాలని” కోరారు.



**సింగిల్ విండో చైర్మన్ ఈదుల మస్తాన్ బాబు యాదవ్ మాట్లాడుతూ...**

“ఈ ప్రాంతంలో గొర్రెలు, మేకల క్రయవిక్రయాలకు సరైన వేదిక లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు.ఈ నూతన మార్కెట్ యార్డ్ వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.పెంపకందారులు దీనిని వినియోగించుకోవాలి” అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పాక చిరంజీవి,ఉమ్మడి నల్గొండ జిల్లా గొర్రెల-మేకల పెంపకందారుల సహకార యూనియన్ డైరెక్టర్ బండారు నరసింహ,మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ -దాస్, జీఎంపీఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు భీమనగోని బాలరాజు,మండల కార్యదర్శి కొండే శ్రీశైలం,మున్సిపల్ కన్వీనర్ గుణమోని ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నారీ వెంకటేశం,నాయకులు గజ్జి పాండు, జిల్లా కమిటీ సభ్యులు జనిగల యాదయ్య,బద్దుల వెంకటేశం, గడగోటి జంగయ్య,జెనిగల శ్రీశైలం,గోపనబోయిన జంగయ్య, ఈదుదుల హరి ప్రసాద్,ఎర్రగోని ఐలయ్య,అరిగే కిష్టయ్య, బాలం శంకరయ్య,యాదవ సంఘం మండల అధ్యక్షులు చినుకని మల్లేశం యాదవ్,ఎర్రసాని విజయ్ కుమార్,నల్ల పర్వతాలు యాదవ్,గంగన్న,బోయిన వెంకటేష్ యాదవ్,చినుకుని యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**బాలా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన అమ్మవారు**

**చౌటుప్పల్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. తేదీ 11-10-2026 ఆదివారం నుండి తేదీ 21-10-2026 బుధవారం వరకులి 11 రోజుల పాటు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించబడుతున్నాయి.మొదటి రోజు ఆదివారం



అమ్మవారు “బాలా త్రిపుర సుందరి” అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి పూజలు అందుకున్నారు.మొదటి రోజు పూజలను



చౌటుప్పల్ పురపాలక చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ దంపతులు మరియు స్థానిక 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్-అనిత దంపతులు నిర్వహించారు.వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ,పెద్ది కిషోర్ శర్మ లు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురు స్వామి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,పీఏసీఎస్ చైర్మన్ ఈడుదుల మస్తాన్ బాబు,కౌన్సిలర్లు కాసర్ల మంజుల-శ్రీనివాస్ రెడ్డి,చింతల ఉమామహేశ్వరి-సాయిలు,పాక చిరంజీవి,కొసనం రాకేష్ రెడ్డి,ధర్మకర్తలు వర్కాల రవి-వెన్నెల గౌడ్ దంపతులు,ఆవుల యేసు యాదవ్,దాడి యశ్వంత్ రెడ్డి,గగులోతు అరుణ -శంకర్ నాయక్,బొంగు జంగయ్య గౌడ్,సుర్వి నరసింహా గౌడ్,ఉప్పల కుసుమ-కృష్ణ దంపతులు,చింతల కరుణ-తిరుమల్ రెడ్డి దంపతులు,కొసనం అనురాధ-రామిరెడ్డి దంపతులు,దాచేపల్లి లక్ష్మీ-ప్రకాష్ దంపతులు,ప్రముఖ పాత్రికేయులు సామిడి



రాఘవరెడ్డి,బత్తుల శ్రీశైలం గౌడ్,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,గుర్రం వెంకటేశం,ఉడుగు రమేష్ గౌడ్,గుజ్జుల రవీందర్ రెడ్డి,కంచరకుంట్ల శశిధర్ రెడ్డి,బాల్యం వెంకటాచలం,బొబ్బిళ్ళ శ్రీరాములు,బొబ్బిళ్ళ రాజేందర్,రావుల స్వామి,ఉడుగు మల్లేష్ గౌడ్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,బుడిగే బాలకృష్ణ గౌడ్,చెరుకు లింగస్వామి గౌడ్,కాసుల వెంకటేష్ గౌడ్,చింతకింది గణేష్ గౌడ్,వీసం చంద్రారెడ్డి,కర్నాటి శ్యామ్,మునుకుంట్ల జంగయ్య గౌడ్,సుర్వి మహేష్ గౌడ్,వర్కాల రాము గౌడ్,వర్కాల కుమార్ గౌడ్,బొబ్బిళ్ళ సామ్రాట్,పెద్దగోని రమేష్ గౌడ్,మార సంగమేశ్వర్,మామిడి శివ గౌడ్,యాట సంతోష్,నల్ల బాలరాజు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.భక్తులందరూ ఈ 11 రోజుల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవస్థాన కమిటీ సభ్యులు కోరారు.

# దశదిన కర్మలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



**రాజాపేట అక్టోబర్ 11 ( తొలివార్త ):** రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు బండి మల్లయ్య సతీమణి బండి లక్ష్మి ఇటీవల మరణించగా ఆదివారం నిర్వహించిన దశదినకర్మలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. బాధిత కుటుంబ సభ్యులకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నేతలు జూకంటి ప్రవీణ్ కుమార్, కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రం గౌడ్, గూడూరు భాస్కర్, పెరపు రాములు, బండి మల్లమ్మ కుటుంబ సభ్యులు బండి మల్లయ్య, బండి స్వామి, బండి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు నలపరాజు రమేష్ కు ఘన సన్మానం అభినందనల వెల్లువ



**చౌటుప్పల్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు,బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ కు ఘన సన్మానం లభించింది.యాదాద్రి-భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆయనను పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించాయి.

**ఉద్యమంలో క్రియాశీల పాత్ర:**

నలపరాజు రమేష్ నాటి తెలంగాణ ఉద్యమ కాలంలో నిజాం కళాశాలలో విద్యను అభ్యసిస్తూ,తెలంగాణ ఉద్యమానికి ఆకర్షితులయ్యారు.అటు నిజాం కళాశాల,ఉస్మానియా యూనివర్సిటీలోనూ,ఇటు మునుగోడు నియోజకవర్గంలోనూ విద్యార్థులను తెలంగాణ ఉద్యమంపై చైతన్యపరుస్తూ క్రియాశీలకంగా పనిచేశారు.రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో ఎన్నో లాఠీ దెబ్బలు,కేసులను ఎదుర్కొని,ఉద్యమంలో ముందుండి రాష్ట్ర ఏర్పాటులో భాగస్వామ్యమైన నిజమైన తెలంగాణ ఉద్యమకారుడు నలపరాజు రమేష్.తెలంగాణ వచ్చిన తర్వాత కూడా విద్యార్థుల సమస్యలపై,బిఆర్ఎస్వి బలోపేతం కోసం మునుగోడు నియోజకవర్గంలో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ సన్మానం జరిగింది.ఈ సందర్భంగా నలపరాజు రమేష్ మాట్లాడుతూ “తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం నా జీవితంలో మరిచిపోలేని అనుభవం.ఉస్మానియా గడ్డపై నినదించిన జై తెలంగాణ నినాదం నేటికీ నా చెవుల్లో మారుమోగుతోంది.నన్ను సన్మానించిన బిఆర్ఎస్ పార్టీకి,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు,బిఆర్ఎస్వి నాయకులు,విద్యార్థి నాయకులు,ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బొల్లారంలో వైభవంగా శ్రీ కనకదుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**గుర్రంపోడు అక్టోబర్ 11 ( తొలివార్త ):** గుర్రంపోడు మండలంలోని బొల్లారం గ్రామంలో శ్రీ కనకదుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు అమ్మవారిని శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.



విఘ్నేశ్వర పూజ, కలశస్థాపనతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత, వీకేఆర్ కన్స్ట్రక్షన్ అధినేత వెలుగుపూరి కరుణాకర్ రావు--శ్రీలత దంపతులు, గ్రామ సర్పంచ్ వెలుగుపూరి రాంబాబు రావు--హేమలత దంపతులు, గుణగంటి చంద్రశేఖర రావు, యాదగిరి అమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రానున్న రోజుల్లోనూ రోజుకో అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# పంతంగి గ్రామానికి ఎమ్మెల్యే నిధులతో రెండు బోర్లు మంజూరు

**కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్ శ్రీలత సుందర్**





**చౌటుప్పల్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధులతో పంతంగి గ్రామానికి రెండు బోర్లు మంజూరు కావడం జరిగింది.ఆదివారం గ్రామంలో బోర్ పాయింట్ వద్ద గ్రామ సర్పంచ్ శ్రీలత సుందర్ కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు.గ్రామంలో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే తక్షణమే రెండు బోర్లను మంజూరు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ బోర్ల ద్వారా గ్రామంలోని కొత్త కాలనీలు,ఎస్సీ కాలనీ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగనున్నాయి.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయ సదానందం,వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి,సప్పిడి ప్రభాకర్ రెడ్డి,మధగోని శంకర్ -పరమేశ్వరి,బోయ హారిక -కిరణ్,గుండేపురం ప్రతిభ -నరేష్,బండ శేఖర్,రత్నం శ్రీకాంత్,బాతరాజు వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,మాజీ సర్పంచ్ అంతటి రమేష్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ బోయ అంబేద్కర్,దూసరి వెంకటేష్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కడగంచి చలమంద రాజు,రామాలయ చైర్మన్ కడగంచి జనార్ధన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ వెంకట్,ఎమ్మార్పీఎస్ నాయకులు బోయ లింగస్వామి,కాంగ్రెస్ నాయకులు కడగంచి వెంకటేష్,బిఆర్ఎస్ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,సర్పంచ్ శ్రీలత సుందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ మాత యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారి ప్రతిష్టాపన..



**నూతనకల్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారలను బాజా భజంత్రీల నడుమ ఉయ్యాలలు ఊగుతూ, కోలాటాలు భజనలు చేస్తూ, ఊరేగింపుగా అమ్మవారలను మండపాల వద్దకు తీసుకువచ్చి వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టింప చేశారు.మొదటిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ప్రత్యేకించి మండల కేంద్రంలో శ్రీమాతా యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి మండపం వద్ద విగ్నేశ్వర పూజ, స్వస్తివాచనం,పంచగవ్య ప్రాసనం, అఖండ దీపారాధన, అంకురారోపణ, మండపారాధన, కలశ స్థాపన, శ్రీదేవి పూజ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలలో ఇమ్మారెడ్డి దామోదర్ రెడ్డి స్వప్న, ఇమ్మారెడ్డి బిక్షం రెడ్డి అలివేల, దయాకర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. పూజానంతరం భక్తులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదములను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మారగాని రమేష్ బొడ్డుపల్లి ఉదయ్,గడ్డం మహేష్, కిరణ్ ,ఏనుగుతల లింగన్న, మనోజ్, ప్రవీణ్, శ్యామ్, రవి, శ్రీను, అనిల్, ప్రసాద్, విజయ్, సందీప్, మహేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తొలివార్త తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com www.epaper.tolivaartha.com

## రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దైద రవీందర్



**నకిరేకల్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** నార్కట్ పల్లి లోని వివేరా హోటల్ లో రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక కార్మికులకు అమ్మ మెస్ నుంచి అన్నదాన కార్యక్రమం

**శ్రామికులకు అన్నదానం చేసి మానవత్వం చాటుకున్న తేల్లూరి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు.**



**వైరా అక్టోబర్ 11 ( తొలివార్త ):** వైరా పట్టణంలో నిత్య శ్రామికులకు అమ్మ మిస్ ఆధ్వర్యంలో మంచి రుచికరమైన భోజనాన్ని అందించడం జరిగింది. అమ్మ మిస్ మరియు హర్ష కేతన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిత్యం పేదలకు ఏదో రకంగా సేవలందించే వారి యొక్క ఆహార ధాత్రిని తీర్చే విధంగా చేసే కార్యక్రమంలో భాగంగా వైరా పట్నంలోని నిత్యం వెరైటీ ఎండలో పని చేసుకుంటూ ఉన్న శ్రామిక వర్గాలకు అన్నదానాన్ని తెల్లూరి వీరయ్య హేమావతి కుమారుడు వెంకటేశ్వర్లు సంఘవి దంపతులు అందజేశారు. వారి కుటుంబ సభ్యులు పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వారు చేసే ఉద్యోగాల్లో వ్యాపారాలలో ఆ దేవుడు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని కుటుంబ సభ్యులకు హర్ష కేతన్ సేవ సంస్థ ఫౌండేషన్ చైర్మన్ కూరపాటి సురేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మరో గొప్ప విషయం ఏమిటంటే తెల్లూరు వెంకటేశ్వర్లు కుటుంబం సభ్యుల స్వయంగా భోజనం తయారు చేసి వైరా పట్టణంలో వివిధ ప్రాంతాల్లో నిత్య శ్రామికులకు తన వంతు అన్నదానం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ సర్వో వారియర్ మాజీ జిల్లా అధ్యక్షులు సర్వోస్ నెట్వర్క్ ఫౌండర్ ప్రెసిడెంట్ బీమ్ వారియర్స్ మాగంటి బాబు మహేష్ శ్రీధర్ శ్రీనాథ్ బక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆందోల్ మైసమ్మ ఆలయం వద్ద అనాథ వృద్ధుడి మృతి



**చౌటుప్పల్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామ పరిధిలోని ప్రసిద్ధ ఆందోల్ మైసమ్మ ఆలయం సమీపంలో విషాద ఘటన చోటుచేసుకుంది. సుమారు 60 సంవత్సరాల వయస్సు కలిగిన బాబా అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.

**మృతుని వివరాలు:**

సదరు వ్యక్తి గత ఐదు సంవత్సరాలుగా తనకు ఎవరూ లేరని,తాను తమిళనాడు రాష్ట్రానికి చెందినవాడినని చెప్పుకుంటూ,ఆందోల్ మైసమ్మ ఆలయ ప్రాంగణంలోని దుకాణాల వద్ద పాత కాగితాలు,ప్లాస్టిక్ సేకరిస్తూ జీవనం సాగిస్తున్నాడు.అక్కడే ఆలయ పరిసరాల్లోనే నివసిస్తున్నాడు.ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆహారం తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులకు తెలిపాడు.గతంలో స్థానికులు అతనికి వైద్య చికిత్స కూడా చేయించినట్లు సమాచారం. ఆదివారం ఉదయం సుమారు 10:00 గంటల సమయంలోఆందోల్ మైసమ్మ ఆలయ బస్టాండ్ వద్ద నిద్రిస్తున్న స్థితిలోనే మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతికి గల కారణాలపై విచారణ చేపట్టారు.అనారోగ్యంతోనే మృతి చెందినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని పూర్తి వివరాలు,అతని కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.

## కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జిగా గూడపూరి భాస్కర్






**శాలిగౌరారం, అక్టోబర్ 11 ( తొలివార్త ):** కురుమ యువ చైతన్య సమితి తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిగా నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన గుడపూరి భాస్కర్ కురుమ నియమితులయ్యారు. రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడంతో మండలానికి చెందిన భాస్కర్‌కు సంఘం నాయకులు, యువకుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే రవి కురుమతో పాటు రాష్ట్ర కమిటీ సంయుక్తంగా ఈ నియామకాన్ని చేపట్టింది. సోషల్ మీడియా ద్వారా సమితి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, యువతను సంఘ కార్యకలాపాల వైపు ప్రోత్సహించడం, సమితి ఆశయాలు, లక్ష్యాలను ప్రజలకు చేరవేయడంలో భాస్కర్ కీలకంగా వ్యవహరించనున్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే రవి కురుమతో పాటు రాష్ట్ర కమిటీ నాయకులకు భాస్కర్ కురుమ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. కురుమ యువతలో చైతన్యం తీసుకురావడంతో పాటు సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని సమితి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, యువతను సంఘటితం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని భాస్కర్ కురుమ వెల్లడించారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న 5వ వార్డు కౌన్సిలర్

**కొయ్యడ శేఖర్ గౌడ్**




**చౌటుప్పల్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల అచ్చయ్య మనవడి పుట్టినరోజు వేడుకల్లో 5వ వార్డు కౌన్సిలర్,బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం కేక్ కట్ చేయించి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ చిన్నారి ఆయురారోగ్యాలతో,ఆనందంతో,నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.చిన్నారికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ 5వ వార్డ్ అధ్యక్షులు ఎండి అస్లాం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహానికి వయసు లేదు.. కష్టంలోనే నిజమైన స్నేహం...!

**అనారోగ్యంతో ఉన్న మిత్రుడికి 1984-85 బ్యాచ్ అండ**



**చౌటుప్పల్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** స్నేహానికి వయసుతో సంబంధం లేదని,కష్టకాలంలో తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984-85 పదవ తరగతి పూర్వ విద్యార్థులు నిరూపించారు.అనారోగ్యంతో మంచానపడ్డ తమ చిన్ననాటి స్నేహితునికి ఆప్త మిత్రులుగా అండగా నిలిచి మానవత్వానికి ప్రతీకగా నిలిచారు.

**వివరాల్లోకి వెళితే...**

యాదాద్రి-భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం గ్రామవాసి రాచకొండ బ్రహ్మచారి చౌటుప్పల్ జడ్పీహెచ్ఎస్ లో 1984-85 బ్యాచ్ విద్యార్థి. ప్రస్తుతం కేబుల్ టీవీ నడుపుకుంటూ చాలీచాలని ఆదాయంతో జీవనం కొనసాగిస్తున్నారు.మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు రెండు నెలల క్రితం అనుకోకుండా పక్షవాతం జబ్బుతో మంచానపడ్డారు.ఎన్ని హాస్పిటల్స్ చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోగా ఆర్థిక భారం కుటుంబానికి భారంగా మారింది.ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు తమ తోటి మిత్రుడిని ఎలాగైనా ఆదుకోవాలని నిర్ణయించారు.పదవ తరగతి వాట్సాప్ గ్రూప్ లో ఉన్న మిత్రులు గుజ్జుల సురేందర్ రెడ్డి,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ తదితరులు ముందుగా స్పందించి ఆర్థిక సాయానికి శ్రీకారం చుట్టారు.వారిని చూసి గ్రూప్ లో ఉన్న మిగతా స్నేహితులు,స్నేహితురాళ్లు కూడా సహాయానికి ముందుకొచ్చారు.అంతేకాకుండా తమ గురువుగారైన పులిపాటి గిరిధర్ రావు,మారుపాక ఆంజనేయులు కూడా తమ విద్యార్థి అనారోగ్య పరిస్థితికి చలించి సహాయ నిధికి తోడయ్యారు.అందరి సమిష్టి కృషితో సుమారు రూ.85,వేల ఆర్థిక సాయాన్ని వైద్య సహాయం నిమిత్తం రాచకొండ బ్రహ్మచారి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ "ఆపదలో ఉన్న మిత్రుడిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.కష్టకాలంలో స్పందించి ఆర్థిక సాయం అందించిన 1984-85 పూర్వ విద్యార్థులు అభినందనీయులు.సమాజంలో ఆపదలో ఉన్న వారిని ఇదేవిధంగా ఆదుకోవాలి" అని తెలిపారు.ఈ సత్కారానికి శ్రీకారం చుట్టిన ప్రియ శిష్యులు మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ ని, మిగతా శిష్యులని గురువులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గుజ్జుల సురేందర్ రెడ్డి,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,మునుకుంట్ల ప్రభాకర్ చారి,ఎదురోదు విశ్వనాథ్,బొల్లోజు భూషణ్,పాశం కృష్ణ,సురకంటి రాజిరెడ్డి,కొంతం జంగారెడ్డి,గోశిక భాస్కర్,ఎర్ర వెంకటేశం,కూరెళ్ళ బ్రహ్మచారి,గోశిక హరిశంకర్,తదితరులు పాల్గొన్నారు.

## బస్సులోనే విషాదం ఛాతి నొప్పితో యూకే రిటర్న్ రీసెర్చ్ స్కాలర్ మృతి

**చౌటుప్పల్, అక్టోబర్ 11 ( తొలివార్త ):** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది.బస్సులో ప్రయాణిస్తుండగా ఛాతినొప్పి రావడంతో ఓ యువకుడు మృతి చెందాడు.

**మృతుని వివరాలు:**

పల్నాడు జిల్లా నాదెండ్ల గ్రామానికి చెందిన గంగవరపు చైతన్య(33) గత ఐదు సంవత్సరాలుగా యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే )లో ఉంటూ అక్కడే గ్రాడ్యుయేషన్,మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు.సుమారు రెండు నెలల క్రితం హైదరాబాద్‌కు తిరిగి వచ్చి అద్దె గదిలో ఉంటూ రీసెర్చ్ స్కాలర్ గా ఉన్నత చదువులు కొనసాగిస్తున్నాడు.

**ఘటన జరిగిన తీరు**



ఈ నెల 10వ తేదీ ఉదయం తన అన్న గంగవరపు అవినాష్‌కు ఫోన్ చేసి,గత రెండు రోజులుగా ఛాతినొప్పితో బాధపడుతున్నానని,ఇంటికి వస్తానని తెలిపాడు.అనంతరం తేదీ 10.10.2026 రాత్రి 11:30 గంటలకు లక్ష్మీ కిషోర్ ట్రావెల్స్‌కు చెందిన ఎన్ఎల్ 01 బి 1346 నెంబర్ గల బస్సు ఎక్కి చిలకలూరిపేటకు బయలుదేరాడు.బస్సు చౌటుప్పల్ పరిధిలోని లక్కారం బ్రిడ్జి వద్దకు చేరుకున్న సమయంలో చైతన్యకు తీవ్ర ఛాతినొప్పి రావడంతో బస్సు హెల్పర్‌కు తెలిపాడు.పరిస్థితి విషమించడంతో బస్సు వలిగొండ ఎక్స్ రోడ్డు వద్దకు చేరుకున్నప్పుడు హెల్పర్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేశాడు. అంబులెన్స్ లో తేదీ 11.10.2026 తెల్లవారుజామున 2:15 గంటలకు చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.మృతుని అన్న అవినాష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మన్మథ కుమార్ తెలిపారు.

## వలిగొండ మండలంలో మూడు రైతు వేదికల్లో 'రైతు నేస్తం'

**రేపు ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్**

**సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు**




**వలిగొండ, అక్టోబర్ 11 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం (అక్టోబర్ 12) ఉదయం 10 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వలిగొండ మండల పరిధిలోని మూడు రైతు వేదికల్లో ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వలిగొండ, వెలువర్తి, పొద్దుటూరు రైతు వేదికలను ఇందుకోసం ఎంపిక చేశారు. ఆయా కేంద్రాల్లో కార్యక్రమం సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. కార్యక్రమానికి సంబంధించి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), మండల పరిషత్ అధికారులు (ఎంపీవోలు), తహసీల్దార్లు తమకు కేటాయించిన రైతు వేదికల వద్ద హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది. రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం రద్దు సోమవారం ఉదయం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ నేపథ్యంలో రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ వినతుల సమర్పణకు సంబంధించి తదుపరి తేదీ వివరాలను అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు.

## ప్రజలందరికీ దేవీ నవరాత్రి శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు**

**చలమల్ల కృష్ణారెడ్డి**



**మునుగోడు, అక్టోబర్ 11 ( తొలివార్త ):** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి శ్రీ దేవీ శరన్నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "శక్తి స్వరూపిణి అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నిండాలని,భక్తి,శక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే దేవీ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకుందాం" అని పేర్కొన్నారు.ఈ తొమ్మిది రోజులు దుర్గమ్మను ఆరాధిస్తూ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారిని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరి సంక్షేమం కోసం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆకాంక్షించారు.

## ఫ్రెండ్స్ ఫ్యామిలీ డాబా ప్రారంభోత్సవం

**ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గంధపు దత్తుకు ఘన సన్మానం**



**నిజామాబాద జిల్లా పోతంగల్ అక్టోబర్ 11 ( తొలివార్త ):** పోతంగల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ఫ్యామిలీ డాబా ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతంగల్ ఉమ్మడి మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గంధపు దత్తును డాబా యజమానులు ఘనంగా సన్మానించారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానికులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ప్రారంభించిన ఫ్రెండ్స్ ఫ్యామిలీ డాబా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంధపు రాజు, సుదం అరుణ్, పప్పుల అభిషేక్, మాజీ సైనికుడు సుధం శంకర్, గంట్ల శంకర్‌తో పాటు పోతంగల్ ఉమ్మడి మండలాల ప్రెస్ క్లబ్ సభ్యులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## 'నిరసనలు ఆపేది లేదు- మళ్లీ వీధుల్లోకి వచ్చి పోరాడతాం నియంతృత్వ పతనానికి ఇదే ఆరంభం' అభిజీత్ దీప్కే

**తాము నిరసనలు ఆపుతామని ఎలాంటి బాండ్‌పై సంతకం చేయలేదని, మళ్లీ వీధుల్లోకి వస్తామని సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు.**



సర్ ప్రక్రియలో అక్రమాల ఆరోపణల నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ప్రతిపక్షాలు సహా కాక్రోచ్ జనతా పార్టీ నేతలు కూడా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే అక్టోబర్ 10న దిల్లీలో జరిగిన జంతర్ మంతర్ 2.ా. నిరసనల నేపథ్యంలో అరెస్ట్ అయిన సీజేపీ నేతలు ఆదివారం విడుదలయ్యారు. విడుదల అనంతరం సీజేపీ వ్యవస్థాపకులు అభిజీత్ దీప్కే మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యక్తిగత విషాదాలు, రాజకీయ ఒత్తిళ్లు తమ ఉద్యమాన్ని ఆపలేవని స్పష్టం చేశారు. నిరసనలను కొనసాగిస్తామని, మళ్లీ వీధుల్లోకి వస్తామని ప్రకటించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తొలగింపును కోరుతూ ఇకపై నిరసనలు చేపట్టబోమని తెలిపే ఎలాంటి బాండ్లపై తాము లేదా ఇతర సీజేపీ నాయకులు సంతకం చేయలేదని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంటే తమకు భయం లేదని దీప్కే వ్యాఖ్యానించారు. తనను వందసార్లు జైల్లో పెట్టినా ప్రభుత్వ నియంతృత్వానికి భయపడబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు తన నానమ్మ సావిత్రిబాయి శంకర్‌రావ్ దీప్కే అంత్యక్రియల్లో పాల్గొనడానికి మహారాష్ట్రలోని హింగోలి జిల్లాకు బయల్దేరిన ఆయన నాగ్‌పూర్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడారు. అంతకుముందు ఎక్స్‌లో కూడా ఇదే పోస్ట్ చేశారు. అక్టోబర్ 10 ని నియంతృత్వం అంతానికి ఆరంభంగా అభివర్ణించారు. 'మేం మళ్లీ వీధుల్లోకి వస్తాం. మేం ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా లకు భయపడం. నన్ను వంద సార్లు జైల్లో పెట్టండి. మీ నిరంకుశత్వానికి మేం భయపడేదే లేదు. మీ నియంతృత్వ పాలనను మేం అంతం చేస్తాం.'

**- అభిజీత్ దీప్కే, సీజేపీ ఫౌండర్**

అంతకుముందు అభిజీత్ దీప్కే నిర్బంధంలో ఉన్న సమయంలో ఆయన నానమ్మ మరణ వార్తను పోలీసులు సకాలంలో తెలియజేయలేదని సీజేపీ చేసిన ఆరోపణలను దిల్లీ పోలీసులు ఖండించారు. దీనిని తిప్పికొట్టేందుకు ఒక వీడియో కూడా విడుదల చేశారు. తాము దీప్కేకు విషయం తెలియజేశామని, అంత్యక్రియల కోసం స్వగ్రామానికి వెళ్లడానికి సహాయం కూడా అందిస్తామని చెప్పినా తమ ప్రతిపాదనను తిరస్కరించినట్లు పోలీసులు తెలిపారు. దీనికి ముందు శనివారం రోజు తమ కుమారుడికి ఆయన నానమ్మ మరణం గురించి సమాచారం ఇవ్వలేదని ఆరోపిస్తూ, దిల్లీ పోలీసులు అబద్ధాలు చెబుతున్నారని దీప్కే తల్లి విమర్శించిన నేపథ్యంలో పోలీసులు ఈ వీడియో విడుదల చేశారు. కాసేపటికే అభిజీత్ దీప్కే తాజా వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. శనివారం రోజు దిల్లీ జంతర్ మంతర్ వద్ద భారీ ఎత్తున నిరసనలు చేపట్టడానికి సీజేపీ ప్రయత్నించింది. ఈ నిరసనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ క్రమంలోనే నిరసనకు ముందు ముగ్గురు సీజేపీ నేతలు అభిజీత్ దీప్కే, అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్‌ను ముందస్తుగా అరెస్టు చేశారు. ఆదివారం రోజు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచిన అనంతరం ముగ్గురిని పోలీసులు విడుదల చేశారు. సంవత్సరం పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగించబోమనే షరతుపై వీరు విడుదలైనట్లు సీజేపీ లీగల్ అఫైర్స్ హెడ్ రత్న సింగ్ తెలిపారు. ఇక వీరితో పాటు సుమారు 1000 మందిని పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఇందులో దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, సీపీఐ (ఎం) నేత, కేరళ మాజీ సీఎం పినరయి విజయన్, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఉన్నారు.

**పాత కేసులో సీజేపీ నేతలకు నోటీసులు**

ఇదిలా ఉండగా ఒక పాత కేసుకు సంబంధించి సీజేపీ నేతలకు దిల్లీ పోలీసులు తాజాగా నోటీసులు జారీ చేశారు. ఒక మహిళ ఫొటోలను మార్ఫింగ్ చేసి అభ్యంతరకర చిత్రాలుగా రూపొందించి ఆన్‌లైన్ ప్రచారం చేశారని వీరిపై ఆరోపణలు ఉన్నాయి. తన అభ్యంతరకర చిత్రాల ప్రచారంపై మహిళ పిటిషన్ దాఖలు చేయగా దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు నోటీసులు అందించారు.

**సీజేపీ నిరసనకారులకు అండగా వాలంటీర్లు, లాయర్లు**

దిల్లీ నిరసనల సందర్భంగా అరెస్ట్ అయిన సీజేపీ ఆందోళనకారులు, వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు దేశవ్యాప్తంగా వాలంటీర్లు, న్యాయవాదులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఒక ప్రత్యేక నెట్‌వర్క్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కస్టడీ నుంచి విడుదలైన వారు సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకోవడానికి రవాణా సౌకర్యాలు సహా నిత్యావసర సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇంకా గాయపడిన వారికి సత్వర వైద్య సహాయం అందిస్తున్నారు. మానసిక క్షోభను ఎదుర్కొన్న వారికి థెరపిస్టుల ద్వారా కౌన్సెలింగ్ సహాయం కూడా అందిస్తున్నారు. ఇంకా అరెస్ట్ అయిన నిరసనకారులకు బెయిల్ ఇప్పించేందుకు, ఇతర చట్టపర సహాయం కోసం న్యాయవాదుల బృందం ముందుకొచ్చింది.

# మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..



రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ధైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలన ుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

# ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!



మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోటే చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తిరించటం మంచి అలవాటు.

# జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %ూ, జ, జు, దీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్  ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

# ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు

‘సుగంధ ద్రవ్యాల రాణి’గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను ‘సుగంధ ద్రవ్యాల రాణి’గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

**నోటి ఆరోగ్యానికి వరం**

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

**జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం**

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.

**శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి**

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

**బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం**

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**మానసిక ప్రశాంతతకు సహాయం**



ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

**జాగ్రత్తలుజి**

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

# ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!



అరటి పండు తిన్నాక మిగిలే తొక్కను చాలా మంది వ్యర్థంగా వదిలేస్తారు. కానీ అది జుట్టు సంరక్షణలో అద్భుత ఫలితాలు ఇస్తుంది. సహజంగా దొరికే ఈ తొక్కను సరైన రీతిలో వాడితే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. తల చర్మానికి పోషణ ఇస్తూ కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. అరటి పండు తిన్నాక మిగిలిపోయే తొక్కను చాలా మంది విసిరేస్తారు. కానీ అదే తొక్క జుట్టుకు అద్భుతంగా పనిచేస్తుంది. సరైన రీతిలో వాడితే ఇది జుట్టు రాలడాన్ని తగ్గించటమే కాకుండా కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. ఆరోగ్యంగా జుట్టు పెరగాలంటే దీన్ని ఉపయోగించడం మంచిది.

**అరటి తొక్కలో చాలా పోషకాలు**

పొటాషియం.. ఇది తలపై తేమను నిలుపుతుంది. తల చర్మం పొడి కాకుండా ఉండేలా చూస్తుంది.

**మెగ్నీషియం.. ఇది తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.**

విటమిన్  ఇవి జుట్టు ఫోలికల్స్ కు బలం ఇస్తాయి.

ఇవి జుట్టు రాలే సమస్య తగ్గించడంలో సహాయపడతాయి.

**హెయిర్ మాస్క్**

పండిన అరటి తొక్క 1, కొబ్బరి నూనె 1 టీస్పూన్, తేనె 1 టీస్పూన్. ఈ మూడు పదార్థాలను బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఉంచాలి. తర్వాత తల శుభ్రంగా కడగాలి. ఇది తలకు పోషణ అందించి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**అరటి తొక్క వాటర్ వాష్**

అరటి తొక్క 1, నీరు 2 కప్పులు. అరటి తొక్కను నీటిలో 10 నిమిషాలు మరిగించాలి. చల్లారిన తర్వాత ద్రవాన్ని వడకట్టాలి. ఈ నీటిని చల్లార్చి తల కడిగిన తర్వాత చివరిగా తలపై పోయాలి. ఇది తల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు మెత్తగా మారుతుంది.

**అరటి తొక్కతో ఆయిల్**

అరటి తొక్క 1, కొబ్బరి లేదా ఆలివ్ నూనె అర కప్పు. ఒక చిన్న పాత్రలో నూనె వేడి చేయాలి. అందులో తొక్క వేసి 10 నిమిషాలు మరిగించాలి. మరిగిన తరువాత వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. ఈ నూనెను తలకు అప్లై చేసి అరగంట తర్వాత తల కడిగితే జుట్టు కాంతివంతంగా మారుతుంది. మీ తల చర్మం సున్నితంగా ఉంటే.. ఈ నూనెను మొదట కొద్దిగా పరీక్షించి చూడటం మంచిది. ఈ నూనెను ఉపయోగించే ముందు చల్లబరచాలి. సాధారణంగా వారానికి ఒక్కసారి ఈ నూనెను వాడితే సరిపోతుంది. అంతకంటే ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం లేదు. కేవలం అరటి తొక్కతో ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. దీనిలో రసాయనాలు లేవు, సైడ్ ఎఫెక్ట్లు కూడా ఉండవు. కొద్దికాలం పాటు క్రమంగా వాడితే జుట్టులో మంచి మార్పు కనిపిస్తుంది. ఈ పదార్థాలు సహజమైనవే అయినా..

# పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

**కావలసిన పదార్థాలు:**

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

**వడియాలకు ప్రిపరేషన్:**

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

**రుచి కోసం మరికొన్ని చిట్కాలు:**

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

# మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారా

**ఈ విషయాలు తెలుసుకోవడం ముఖ్యమట!**

**ప్రస్తుత కాలంలో మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసేందుకు ఇంట్రస్ట్ చూపిస్తున్న ప్రజలు**

**అయితే పలు విషయాలు తెలుసుకోవాలని నిపుణుల సూచన!**




ప్రస్తుత రోజుల్లో మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసేవారి సంఖ్య వేగంగా పెరుగుతోంది. వీటిలో లాభాలు ఎలా ఉంటాయో, కొన్ని సందర్భాల్లో నష్టాలు కూడా అంతే ఉంటాయి. అయితే సరైన నిధిని వృద్ధి చేసుకోవడానికి, ఇన్వెస్ట్ చేసే ముందు మ్యూచువల్ ఫండ్లకు సంబంధించిన కొన్ని కీలక అంశాలను తప్పనిసరిగా తెలుసుకోవాలంటున్నారు ఆర్థిక నిపుణులు. ఒక వస్తువును కొనేటప్పుడు ఎలా అయితే పూర్తి వివరాలు తెలుసుకుంటామో, రిస్క్ ఫ్యాక్టర్ ఉన్న మ్యూచువల్ ఫండ్ల పెట్టుబడులపై కూడా ఆ విధంగానే శ్రద్ధ చూపాలంటున్నారు. ఈ క్రమంలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టేటప్పుడు.. పెట్టుబడి లక్ష్యం స్వల్ప, మధ్య, దీర్ఘకాలికమైనా మీ ఆర్థిక లక్ష్యాలకు సరిపోయే తగిన పథకాన్ని ఎంచుకోవడం ముఖ్యం అంటున్నారు నిపుణులు. పెట్టుబడికి ఎక్కువ కాల వ్యవధిని ఎంచుకోవడం వల్ల సహజంగానే రిస్క్ తగ్గే అవకాశముంటుందని వివరిస్తున్నారు. పెట్టుబడి పెట్టేటప్పుడు ఆ డబ్బును ఏ లక్ష్యం గురించి సమకూర్చుకోవాలని అనుకుంటున్నామో ముందుగానే తెలుసుకోవాలంటున్నారు. ఉదాహరణకు, రిటైర్మెంట్ ప్లాన్, ఇల్లు, ఎడ్యుకేషన్, మ్యారేజ్ మొదలైన వాటి చుట్టూనే చాలా మంది ఆలోచనలు ఉంటాయని వివరిస్తున్నారు. ఇలా ప్రతి ఒక్కదానికీ ఒక టైమ్ లిమిట్‌ను నిర్ణయించుకుని మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేయడం వల్ల ఆశించిన ఫలితాలు వచ్చే అవకాశముంటుందని వివరిస్తున్నారు.మ్యూచువల్ ఫండ్లలో ఈక్విటీ ఫండ్లు, డెట్ ఫండ్లు, హైబ్రిడ్ ఫండ్లు, థీమాటిక్ ఫండ్లు వంటి వివిధ రకాలు ఉన్నాయని.. వీటిలో ప్రతి కేటగిరీ వేర్వేరు ప్రయోజనాలను అందించడమే కాకుండా, వివిధ రిస్క్ స్థాయిలను కలిగి ఉంటాయని వివరిస్తున్నారు. దీన్ని బట్టి రిస్క్ సామర్థ్యం, పెట్టుబడి లక్ష్యాలకు సరిపోయే ఫండ్లను ఎంచుకోవాలని సూచిస్తున్నారు. ఉదాహరణకు, దీర్ఘకాలిక సంపద వృద్ధికి ఈక్విటీ ఫండ్లు అనుకూలంగా ఉంటాయని.. కానీ స్వల్ప కాలానికి అధిక అస్థిరతనే కలిగి ఉంటాయని చెబుతున్నారు. డెట్ ఫండ్లలో రిస్క్ తక్కువే గానీ, రాబడి తక్కువ అని చెబుతున్నారు. ఇక హైబ్రిడ్ ఫండ్లు ఈక్విటీ, డెట్ మిశ్రమాన్ని అందిస్తాయని.. ఇందులో రిస్క్, రాబడి రెండూ బ్యాలెన్స్ అవుతాయని చెబుతున్నారు. ఏ ఒక్క స్కీమ్ అందరికీ సరిపోదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని చెబుతున్నారు. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్.. క్రమశిక్షణను అందించడమే కాకుండా మార్కెట్ అస్థిరత కాలంలోనూ ఆర్థిక ప్రయోజనాన్ని పొందేలా చేస్తుందని వివరిస్తున్నారు. ఎందుకంటే, మార్కెట్ పడినప్పుడు అదే ధరకు ఎక్కువ యూనిట్లు పొందుతారని.. మార్కెట్ పెరిగినప్పుడు, పడినప్పుడు సిప్ స్కీంలో ఉండడం వల్ల, దీర్ఘకాలంలో మంచి రాబడిని పొందడానికి అవకాశం ఉంటుందని వివరిస్తున్నారు. బ్యాంకు నుంచే సిప్ చెల్లింపులు కూడా ఆటోమేటిక్‌గా చేయొచ్చని.. దీనివల్ల సమయం ఆదా అవుతుందని వివరిస్తున్నారు.ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లపై పెట్టుబడి పెట్టేటప్పుడు, మదుపుదారుడు ముందుగా తన రిస్క్ సామర్థ్యాన్ని తప్పక తెలుసుకోవాలని వివరిస్తున్నారు. 2015లో సెబీ.. అన్ని మ్యూచువల్ ఫండ్ హౌస్‌లు రిస్క్‌మీటర్‌ను ప్రదర్శించడాన్ని తప్పనిసరి చేసిందని.. ఈ ఫండ్లపై పెట్టుబడి పెట్టిన ప్రిన్సిపల్ మొత్తానికి సంబంధించిన 5 స్థాయిల వరకు రిస్క్ స్థాయిని తెలుపుతుందని చెబుతున్నారు. దీనివల్ల, పెట్టుబడి పెట్టేటప్పుడే దాని రిస్క్ స్థాయిని తెలుసుకుని, మీ రిస్క్‌కు సరిపడా అనువైన ఫండ్‌ను ఎంచుకోవచ్చంటున్నారు.మ్యూచువల్ ఫండ్ పనితీరును తప్పక పరిశీలించాలని.. వివిధ కాలవ్యవధులకు (1, 3, 5 సంవత్సరాలకు) దాని రాబడిని విశ్లేషించమంటున్నారు. ఫండ్ పనితీరును దాని బెంచ్‌మార్క్ ఇండెక్స్‌తో పోల్చి చూడాలని.. ఫండ్‌కు సంబంధించిన గత పనితీరు భవిష్యత్తు ఫలితాలకు హామీ కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలంటున్నారు. రాబడిని అందించడంలో ఫండ్ స్థిరత్వాన్ని పరిశీలించాలని.. 5 ఏళ్ల వ్యవధికి హైబ్రిడ్/బ్యాలెన్స్‌డ్ ఫండ్లు కొంతవరకు ఫర్వాలేదు కానీ, పెట్టుబడి కాలవ్యవధి 5 నుంచి 8 ఏళ్ల కంటే ఎక్కువ ఉంటే ఈక్విటీ ఫండ్ల పెట్టుబడులపై మంచి ఆర్థిక ఫలితాలు రావొచ్చని వివరిస్తున్నారు.

# పెరిగిన ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లు

**ఏడాది పాటు ఉచిత అంతర్జాతీయ రోమింగ్**

**ఎయిర్‌టెల్ తమ పోస్ట్‌పెయిడ్ ప్లాన్ ధరలను 50 రూపాయలకు పెంచింది**

**ఆ ధరలు గురువారం నుంచి అమల్లోకి రానున్నాయి**




ప్రముఖ టెలికాం కంపెనీ ఎయిర్‌టెల్ తమ యూజర్ల కోసం కీలక ప్రకటన చేసింది. పోస్ట్‌పెయిడ్ ప్లాన్ ధరలను రూ.50కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెరిగిన ధరలు గురువారం నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతం ఉన్న పోస్ట్‌పెయిడ్ కస్టమర్లను నెల రోజుల్లోగా వారికి సరిపోయే తదుపరి అత్యుత్తమ ప్లాన్‌కు మార్చనున్నారు. దీంతో పాటు పోస్ట్‌పెయిడ్ యూజర్లకు ఒక సంవత్సరం పాటు ఇంటర్నేషనల్ రోమింగ్ సదుపాయాన్ని ఉచితంగా అందించనుంది. కాంప్లిమెంటరీగా అందిస్తున్న అంతర్జాతీయ రోమింగ్ ప్లాన్‌లో 5జీబీ డేటా, 60 నిమిషాల కాలింగ్, 25 గామీలు ఐదు రోజుల పాటు ఉచితంగా లభిస్తాయి. ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ ఫ్యామిలీ ప్లాన్ కలిగిన కస్టమర్లందరూ ఇంటర్నేషనల్ రోమింగ్ ప్లాన్‌ను వినియోగించుకోవవచ్చని ఎయిర్‌టెల్ ఓ ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు ఫాస్ట్‌లేన్ టెక్నాలజీ అపరిమిత డేటా, స్పామ్ ప్రొటెక్షన్ వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయని, ఇప్పుడు వాటికి ఇంటర్నేషనల్ రోమింగ్ కొత్తగా జత కానుందని పేర్కొంది.తాజాగా సవరించిన ప్లాన్‌ల ప్రకారం, ఎయిర్‌టెల్ వ్యక్తిగత పోస్ట్‌పెయిడ్ ప్లాన్ ధరలు ఇకపై రూ.499 నుంచి ప్రారంభమవుతాయి. ఇది అంతకుముందున్న దానికంటే సుమారు 11శాతం అధికం. ఇక రెండు సిమ్‌ల ఫ్యామిలీ ప్లాన్ ధర రూ. 699 నుంచి రూ.749కి పెరిగింది. మూడు సిమ్‌ల ఫ్యామిలీ ప్లాన్ రూ.999 నుంచి రూ.1,049 పెరిగింది. నాలుగు సిమ్‌ల ఫ్యామిలీ ప్లాన్ విషయానికొస్తే, ఎయిర్‌టెల్ ప్లాన్‌ను బట్టి నెలవారీ ఛార్జీలు, రూ.1,199 నుంచి రూ.1,249, అలాగే రూ.1,399 నుంచి రూ.1,449కి పెంచింది. ఇక, ఐదు సిమ్‌ల ఫ్యామిలీ ప్లాన్ ధర రూ.1,749 నుంచి రూ.1,799 చెల్లించాల్సి ఉంటుంది. కాంప్లిమెంటరీగా(ఉచితంగా) అందిస్తున్న అంతర్జాతీయ రోమింగ్ ప్లాన్‌లో 5జీబీ డేటా, 60 నిమిషాల కాలింగ్, 25 ఎస్సెమ్మెస్‌లు ఐదు రోజుల పాటు ఉచితంగా లభిస్తాయి. అన్ని ప్లాన్‌లపై రూ. 50 మాత్రమే పెంచినప్పటికీ, తక్కువ ధర ప్లాన్‌లపై దీని ప్రభావం ఎక్కువగా ఉంది.కస్టమర్ రోమింగ్ ప్యాక్‌కు సంబంధించి ఎయిర్‌టెల్ మరో కీలక ప్రకటన చేసింది. వినియోగదారులు రోమింగ్ ప్యాక్‌ను ఆటోమేటిక్‌గా యాక్టివేట్ చేసుకోవడానికి బదులుగా, తమకు నచ్చిన సమయంలో యాక్టివేట్ చేసుకోవచ్చు. ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ ఫ్యామిలీ ప్లాన్ కలిగిన కస్టమర్లందరూ ఇంటర్నేషనల్ రోమింగ్ ప్లాన్‌ను వినియోగించుకోవవచ్చని ఎయిర్‌టెల్ ఓ ప్రకటనలో పేర్కొంది. వినియోగదారులకు అత్యుత్తమ శ్రేణి అనుభవాన్ని అందించడమే ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ ముఖ్య ఉద్దేశమని భారతి ఎయిర్‌టెల్ మార్కెట్ ఆపరేషన్స్ డైరెక్టర్ అమిత్ త్రిపాఠి తెలిపారు. ఇప్పటికే పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు ఫాస్ట్‌లేన్ టెక్నాలజీ (నెట్‌వర్క్ స్లైసింగ్), అపరిమిత డేటా, స్పామ్ ప్రొటెక్షన్ వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయని, ఇంటర్నేషనల్ రోమింగ్ కొత్తగా యాడ్ అయ్యిందని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటురంగ టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా ఇంటర్నేషనల్ రోమింగ్ సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించిన కొద్దిరోజులకే ఎయిర్‌టెల్ నుంచి ఈ ప్రకటన రావడం విశేషం.ఈ కొత్త ప్లాన్‌ను ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ వినియోగదారులు ఎయిర్‌టెల్ యాప్ లేదా ఎయిర్‌టెల్ స్టోర్‌ల ద్వారా అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. ఇతర నెట్‌వర్క్ కస్టమర్లు కూడా ఎయిర్‌టెల్ పోస్ట్ పెయిడ్‌కు మారవచ్చు. ఈ ఛార్జీల పెంపు ప్రకటన నేపథ్యంలో బుధవారం నాటి స్టాక్ మార్కెట్ ముగింపు ట్రేడింగ్‌లో భారతి ఎయిర్‌టెల్ షేర్లు సానుకూలంగా పెరిగాయి. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో 1 శాతానికి పైగా లాభంతో రూ. 1,830.00 వద్ద ట్రేడ్ అయ్యింది.

# ఆర్‌బీఐ కీలక నిర్ణయం- నాలుగేళ్ల తర్వాత రెపో రేటు పెంపు

**ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల ప్రకటన**

**రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ**

**5.50 శాతానికి చేరుకున్న రెపోరేటు**

**దాదాపు నాలుగేళ్ల తర్వాత రెపోరేటు పెంచిన ఆర్‌బీఐ**




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లను సవరించింది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు (0.25శాతం) పెంచింది. దీంతో రెపో రేటు 5.50శాతానికి చేరింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. 2023 ఫిబ్రవరి తర్వాత వడ్డీరేట్లను ఆర్‌బీఐ పెంచడం ఇదే తొలిసారి. ఆర్‌బీఐ తాజా వడ్డీ రేట్ల పెంపు నిర్ణయంతో గృహ, వాహన రుణాలు మరింత ప్రియం కానున్నాయి.దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉందని, ఆర్థిక కార్యకలాపాలు స్థిరంగా, విస్తృతంగా కొనసాగుతున్నాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఆర్‌బీఐ పాలసీ వైఖరిని న్యూట్రల్ నుంచి క్యాలిబ్రేటెడ్ టైటనింగ్ వైపు మారుస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సమీప భవిష్యత్తులో వడ్డీ రేట్ల తగ్గింపు ఉండే ప్రసక్తే లేదని, మున్ముందు వడ్డీ రేట్ల పెంపు లేదా స్థిరంగా ఉంచడం మాత్రమే ఉంటుందని తేల్చి చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగానే ఉన్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, సరఫరా గొలుసులో అంతరాయాలు వంటివి భవిష్యత్తులో దేశీయ ఆర్థిక కార్యకలాపాలపై కొంతమేర ప్రభావం చూపే అవకాశం ఉందని అంచనా వేశారు."ప్రపంచంలో అనిశ్చితి పరిస్థితులు ఉన్నప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2026-27)లో దేశ జీడీపీ వృద్ధి రేటు 40 బేసిస్ పాయింట్లు పెరిగి 7.1 శాతానికి చేరొచ్చు. ప్రపంచంలోని భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అంతర్జాతీయంగా పెరిగిన వస్తువుల ధరలు, ప్రపంచ వాణిజ్యంలో ఘర్షణలు, కఠినతరమవుతున్న ప్రపంచ ఆర్థిక పరిస్థితులు దేశ వృద్ధి అంచనాలపై కొంత మేర ప్రతికూల ప్రభావం చూపొచ్చు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే ఈ ఏడాది జీడీపీ వృద్ధి 7.1 శాతంగా ఉండొచ్చు. రెండో త్రైమాసికంలో 7.2 శాతం, మూడో త్రైమాసికంలో 6.9 శాతం, నాలుగో త్రైమాసికంలో 6.8 శాతం వృద్ధి ఉంటుందని అంచనా.బలమైన పెట్టుబడుల మద్దతుతో మొదటి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి 7.8 శాతంగా నమోదైందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. నికర ఎగుమతుల వాటా కూడా సానుకూలంగానే ఉందన్నారు. గత త్రైమాసికంతో పోలిస్తే వృద్ధి రేటు కొంత మందగించినప్పటికీ, రెండో త్రైమాసికానికి సంబంధించిన హై ఫ్రీక్వెన్సీ సూచికలు ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకుంటున్నాయని సూచిస్తున్నాయని తెలిపారు. బలహీనమైన నైరుతి రుతుపవనాలు, బలమైన ఎల్ నినో పరిస్థితులు రాబోయే రబీ సీజన్‌ను ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడ్డారు. దీంతో గ్రామీణ ఆర్థిక రంగం ప్రభావితం అయ్యే ఛాన్స్ ఉందని అంచనా వేశారు.రెపో రేటు పెంపునకు కారణాలు ఇవేనా ఆగస్టులో వెల్లడించిన ద్రవ్య పరపతి విధాన సమీక్షలో ఎలాంటి మార్పులు చేయకుండా రెపో రేటును 5.25 శాతం వద్దే ఉంచింది. ఈ సారి మాత్రం కఠినంగా 0.25 శాతాన్ని పెంచక తప్పలేదు. రెపో రేటు పెంపు తర్వాత స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటు 5.25 శాతం, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (మీఫీ), బ్యాంక్ రేటు 5.75 శాతంగా ఉంది. మారుతున్న ఆర్థిక, ద్రవ్యోల్బణ పరిస్థితులు, పరిణామాలు, భవిష్యత్‌పై సవివరమైన అంచనా తర్వాత ఆర్‌బీఐ రెపో రేటును పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఈ ఏడాది ఆగస్టులో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 4.82 శాతంగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది 5శాతం దాటే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. మరోవైపు, అస్థిరమైన వర్షపాతం, వర్షాభావ పరిస్థితులతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ముడి చమురు ధర రికార్డు స్థాయిలో 100 డాలర్ల దరిదాపుల్లోకి చేరడం ఆందోళన కలిగిస్తోంది. మూడో త్రైమాసికంలో ద్రవ్యోల్బణం ఏకంగా 5.9 శాతానికి చేరే ప్రమాదం ఉండటంతో ఆర్‌బీఐ ముందు జాగ్రత్త చర్యగా ఈ వడ్డీ పెంపు చేసింది.మరోవైపు, కేవలం దేశీయ పరిస్థితులే కాకుండా గ్లోబల్ మార్కెట్ల అలజడి కూడా ఆర్‌బీఐ రెపో రేటు పెంపు నిర్ణయానికి కారణమైంది. సెప్టెంబర్‌లో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు పెంచడం, యూఎస్ 10 సంవత్సరాల ట్రెజరీ ఈల్డ్స్ 5.3 శాతం వద్ద గరిష్ఠంలో కొనసాగుతుండటం భారత మార్కెట్లకు ప్రతికూలంగా మారిపోయింది. అంతేకాకుండా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ రికార్డు కనిష్టానికి పడిపోయి 96.36 వద్ద ట్రేడవుతోంది. మరోవైపు ఆగస్టు నాటికి ఆర్‌బీఐ స్పెషల్ ఫారెక్స్ స్వాప్ ఫెసిలిటీ ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థలోకి రికార్డు స్థాయిలో 132.98 బిలియన్ డాలర్ల లిక్విడిటీ వచ్చి చేరడంతో, దానిని సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఆర్‌బీఐకి వచ్చింది.

## జియో నుంచి ఏఐ స్మార్ట్ గ్లాసెస్.. కళ్లతోనే యూపీఐ పేమెంట్లు!

**ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ఏఐ ఆధారిత స్మార్ట్ గ్లాసెస్‌ను ప్రదర్శించిన రిలయన్స్ జియో**

**వాయిస్ కమాండ్‌తో యూపీఐ చెల్లింపులు చేసే టెక్నాలజీ ప్రధాన ఆకర్షణ**

**ఫొటోలు, వీడియోలు, 12 భాషల్లో లైవ్ ట్రాన్స్‌లేషన్ వంటి ఫీచర్లు**

**జియోరియాలిటీఓఎస్, వాయిస్ ఏఐ అసిస్టెంట్‌తో పనిచేయనున్న ఈ కొత్త డివైజ్‌లు**

**జియోఫ్రేమ్స్, ఆడియో ఫ్రేమ్స్, టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్ పేరుతో మూడు కేటగిరీలు**




టెక్నాలజీ ప్రపంచంలో సరికొత్త సంచలనానికి రిలయన్స్ జియో తెరతీసింది. కృత్రిమ మేధను స్మార్ట్‌ఫోన్లకు మాత్రమే పరిమితం చేయకుండా, రోజువారీ వినియోగించే వస్తువుల్లోకి తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా ఏఐ ఆధారిత స్మార్ట్ గ్లాసెస్, ఆడియో వేరబుల్స్‌ను ఆవిష్కరించింది. ఢిల్లీలో జరుగుతున్న ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2026 వేదికగా ఈ ఉత్పత్తులను ప్రదర్శించింది. వీటిలో అత్యంత ప్రధాన ఆకర్షణగా వాయిస్ కమాండ్‌తో యూపీఐ చెల్లింపులు చేసే ఫీచర్ నిలిచింది.జియో పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన డెమోలో, ఈ టెక్నాలజీ ఎలా పనిచేస్తుందో చూపించారు. వినియోగదారులు తమ జియో స్మార్ట్ గ్లాసెస్‌తో వ్యాపారి వద్ద ఉన్న క్యూఆర్ కోడ్ వైపు చూసి, వాయిస్ కమాండ్ ద్వారా దాన్ని స్కాన్ చేయమని ఏఐ అసిస్టెంట్‌ను ఆదేశించాలి. వెంటనే ఏఐ ఆ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, లావాదేవీని ప్రారంభిస్తుంది. డబ్బు పంపే ముందు, యూజర్ నుంచి వాయిస్ కన్ఫర్మేషన్ తీసుకున్న తర్వాతే యూపీఐ ఆధారంగా చెల్లింపు పూర్తిచేస్తుంది. అయితే, ఇది ప్రస్తుతం ప్రయోగాత్మక దశలోనే ఉందని, పూర్తిస్థాయిలో ఎప్పుడు అందుబాటులోకి వస్తుందనే వివరాలను జియో వెల్లడించలేదు. భద్రతా ప్రమాణాలు, లావాదేవీల పరిమితి వంటి సాంకేతిక అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.ఈ ఏఐ గ్లాసెస్ (జియోఫ్రేమ్స్) కేవలం చెల్లింపులకే పరిమితం కాదు. వీటితో చేతుల ప్రమేయం లేకుండానే హెచ్‌డీ క్వాలిటీతో ఫొటోలు తీయవచ్చు, వీడియోలు రికార్డ్ చేయవచ్చు. అంతేకాదు, సోషల్ మీడియాలో లైవ్ స్ట్రీమింగ్ కూడా చేయవచ్చు. ప్రయాణాల్లో, షాపింగ్ సమయంలో భాషాపరమైన అడ్డంకులను తొలగించేందుకు ఈ గ్లాసెస్‌లో ప్రత్యేక ఫీచర్ ఉంది. ఇది ఏకంగా 12 భారతీయ భాషలను రియల్ టైంలో అనువదించగలదు.ఓపెన్-ఇయర్ ఆడియో టెక్నాలజీతో కాల్స్ మాట్లాడటం, సంగీతం వినడం వంటివి చేయవచ్చు. ఈ టెక్నాలజీ వల్ల బయటి పరిసరాల్లోని శబ్దాలు కూడా స్పష్టంగా వినిపిస్తాయి. "హలో జియో" అని చెప్పి వాయిస్ అసిస్టెంట్‌ను యాక్టివేట్ చేయడం ద్వారా మీటింగ్స్ షెడ్యూల్ చేయడం, టాస్క్‌లు సెట్ చేయడం, రిమైండర్లు పెట్టుకోవడం వంటి పనులు సులభంగా చేసుకోవచ్చు. విద్యార్థులకు చదువులో, పరిశోధనలో కూడా ఈ గ్లాసెస్ అసిస్టెంట్‌గా పనిచేస్తాయి.ఈ కొత్త వేరబుల్స్ అన్నీ "జియోరియాలిటీఓఎస్" అనే ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌పై పనిచేస్తాయి. జియోఫ్రేమ్స్, ఆడియో ఫ్రేమ్స్, టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్ అనే మూడు కేటగిరీలలో ఈ ఉత్పత్తులను తీసుకురానున్నట్లు జియో తెలిపింది. స్మార్ట్‌ఫోన్ ఆవల కృత్రిమ మేధను ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని కంపెనీ స్పష్టం చేసింది.

# 'హోమ్ లోన్' తీసుకున్నారా

**వడ్డీ రేట్ల పెంపుతో మీ ఈఎంఐ ఎంత పెరగనుందంటే**

**రెపో రేటు పెంపుతో లోన్ కస్టమర్లకు షాక్**

**ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో పెరగనున్న ఈఎంఐ భారం!**




బ్యాంకు రుణాలు తీసుకున్న ప్రతి సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(=దీ×) బిగ్ షాక్ ఇచ్చింది. దాదాపు మూడున్నరేళ్లుగా ఎలాంటి మార్పుల్లేకుండా ఉన్న వడ్డీ రేట్లను ఒక్కసారిగా 25 బేసిస్ పాయింట్లు పెంచుతూ అక్టోబరు 7న కీలక ప్రకటన చేసింది ఆర్‌బీఐ. దాంతో రెపో రేటు 5.50 శాతానికి చేరింది. అంతేకాదు, సమీప భవిష్యత్తులో రేట్ల కోత చేపట్టే అవకాశం లేదని సంకేతాలు ఇచ్చింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఈ వడ్డీరేటుతో ముడిపడి ఉన్న హోమ్, వెహికల్ లోన్స్ ప్రియం కానున్నాయి. మరి, ఈ రెపో రేటు పెంపుతో రుణగ్రహీతలపై ఎంత భారం పడనుంది లోన్ ఈఎంఐలు ఎంత మేర పెరగనున్నాయో లెక్కలతో సహా ఇప్పుడు చూద్దాం.ఫ్లోటింగ్ రేటుతో లోన్స్ తీసుకున్న వారిపై ఆర్‌బీఐ వడ్డీ రేట్ల పెంపు ప్రభావం పడనుందని చెబుతున్నారు ఆర్థిక నిపుణులు. ఈ రెపో రేటు పెంపును బ్యాంకులు విభిన్న మార్గాల్లో రుణాలు తీసుకున్నవారికి బదిలీ చేస్తుంటాయి. కొన్ని సందర్భాల్లో లోన్ జువీ× పెరిగే ఛాన్స్ ఉంటుంది. లేదంటే నెలవారీ వాయిదా మొత్తం మారకుండా, లోన్ టైమ్ పీరియడ్ మరింత ఎక్కువ కాలం ఉండొచ్చంటున్నారు. లోన్ తీసుకున్న మొత్తం, వడ్డీ రేటు, కాలపరిమితి ఆధారంగా రుణగ్రహీతలపై ఈ ప్రభావం ఉంటుందని చెబుతున్నారు.ఉదాహరణకు మీరు 30 సంవత్సరాల టైమ్ పీరియడ్‌తో రూ.50లక్షల హోమ్ లోన్ తీసుకున్నారనుకుందాం. ప్రభుత్వ రంగ బ్యాంకులో దీనికి 7.25 శాతం వడ్డీ ఉందనుకుంటే, తాజా ఆర్‌బీఐ నిర్ణయంతో ఆ వడ్డీరేటు 7.50శాతానికి పెరగనుంది. అప్పుడు నెలవారీ ఈఎంఐ రూ.34,109 నుంచి రూ.34,961కి పెరుగుతుంది. అంటే, నెల నెలా మీపై(రుణగ్రహీతపై) రూ.852 మేర ఆర్థిక భారం పడనుంది.ఒకవేళ మీరు ఇదే లోన్ మొత్తం, అంతే కాలావధికి ప్రైవేటు బ్యాంకులో లోన్ తీసుకున్నారనుకుందాం. అక్కడ ప్రస్తుత వడ్డీరేటు 7.75శాతంగా ఉందనుకుంటే, ఆర్‌బీఐ రెపో రేటు పెంపుతో అది 8 శాతానికి పెరగనుంది. అప్పుడు మీరు చెల్లించే నెలవారీ ఈఎంఐ రూ.35,821 నుంచి రూ.36,688కి మారుతుంది. అంటే, రుణగ్రహీత ఈ లోన్‌పై ప్రతి నెల రూ.867 మేర అదనంగా కట్టాల్సి రావొచ్చు.ఈఎంఐలో చెల్లించే పెరిగిన ఈ చిన్న మొత్తం నెలవారీగా చూసుకుంటే స్వల్పంగానే కన్పించినా దీర్ఘకాలంలో రుణగ్రహీతపై పడే భారం ఎక్కువే. ఉదాహరణకు లోన్ తీసుకుని సంవత్సరమే అయి ఉంటే, మరో 29 సంవత్సరాలకు జువీ× చెల్లించాల్సి ఉంటుంది. అంటే, దాదాపు రూ.3 లక్షల మేర వడ్డీ పెరుగుతుందని గమనించాలి.మీరు తీసుకున్న లోన్ ఫ్లోటింట్ రేటుతో లింక్ అయి ఉందా లేదా అనేది చెక్ చేసుకోవాలి. అలాగే, రెపో రేటు పెంపును బ్యాంకులు ఎలా బదిలీ చేశాయన్నది చూసుకోవాలి. ఈఎంఐలో సర్దుబాటు చేశారా లేదా టైమ్ పీరియడ్ పెరిగిందా అనేది పరిశీలించుకోవాలి. ఏమైనా తేడాలు ఉంటే వెంటనే బ్యాంకును సంప్రదించడం మంచిదంటున్నారు నిపుణులు.

తొలివార్త

సోమవారం 12 - 10 - 2026

# ‘ఇరుముడి’ తర్వాత రవితేజ సినిమా ఇదే!



మాస్ మహారాజా రవితేజ అభిమానులకు మరో ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చేసింది. తన తదుపరి సినిమాపై వస్తున్న వార్తలకు చిత్రబృందం అధికారిక ప్రకటనతో తెరదించింది. యువ దర్శకుడు వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో రవితేజ తన 78వ సినిమా చేయబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన వివరాలను నిర్మాణ సంస్థ బ్రిడ్స్ ప్రొడక్షన్స్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.

**రవితేజ -- వివేక్ ఆత్రేయ కాంబోలో**

రవితేజ కెరీర్‌లో 78వ చిత్రంగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌కు (ఆర్‌టీ78) వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించనున్నారు. లక్ష్మణ్, శ్రీనిరావు ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. కొంతకాలంగా ఈ కాంబినేషన్‌పై ప్రచారం జరుగుతుం డగా.. తాజాగా నిర్మాణ సంస్థ అధికారిక ప్రకటనతో ఈ వార్తలకు బలం చేకూరింది. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌ను అక్టోబరు 11న ప్రకటించనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

కథానాయిక ఎవరు?

ఈ చిత్రంలో రవితేజ సరసన నటించబోయే కథానాయిక ఎవరు? ఇతర కీలక పాత్రల్లో ఎవరెవరు కనిపించను న్నారు? అనే విషయాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. టైటిల్ ప్రకటనతో పాటు సినిమా గురించి మరిన్ని వివరాలు వెల్లడవుతాయా? అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. దర్శకుడు వివేక్ ఆత్రేయ తనదైన కథాకథ నంతో ఈ చిత్రాన్ని ఎలా తెరకెక్కించనున్నారో చూడాలి

# రామ్ చరణ్ కీలక నిర్ణయం.. బాలీవుడ్ దర్శకుడికి నో చెప్పారా?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ‘ఆర్‌ఆర్‌ఆర్’తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన, తన తదుపరి సినిమాల విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. కథల ఎంపిక నుంచి దర్శకుల వరకు ప్రతి విషయంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథకు రామ్ చరణ్ నో చెప్పారంటూ తాజాగా సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తలపై పూర్తి క్లారిటీ రావలసి ఉంది. రామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వీరిద్దరి కలయికలో వచ్చిన ‘రంగస్థలం’ బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించడంతో పాటు చరణ్ నటనకు ప్రశంసలు తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఈ విజయవంతమైన జోడీ మరోసారి కలిసి పనిచేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాత్కాలికంగా ‘ఆర్‌సీ17’గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించనున్నట్లు సమాచారం. దసరా సందర్భంగా సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా బాలీవుడ్ దర్శకుడు అపూర్వ లఖియా, రామ్ చరణ్‌ను కలిసి ఓ కథ వినిపించారనే ప్రచారం తెరపైకి వచ్చింది. అయితే ఆ కథపై చరణ్ ఆసక్తి చూపలేదని, ప్రాజెక్టుకు అంగీకారం తెలపలేదని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తన కెరీర్‌లో కీలకమైన దశలో ఉన్న రామ్ చరణ్, బలమైన కథలు ఉన్న సినిమాలకే ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆయన నిజంగానే ఈ దర్శకుడి ప్రతిపాదనను తిరస్కరించారా? అందుకు కారణం ఏమిటి? అనే విషయాలపై ఇప్పటివరకు అధికారిక సమాచారం లేదు. రామ్ చరణ్, అపూర్వ లఖియా గతంలో ‘జంజీర్’ సినిమాతో కలిసి పనిచేశారు. అమితాబ్ బచ్చన్ నటించిన అదే పేరుతో వచ్చిన హిందీ చిత్రానికి రీమేక్‌గా ఈ సినిమా రూపొందింది. తెలుగులో ‘తుఫాన్’ పేరుతో విడుదలైంది. ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా కథానాయికగా నటించగా, సంజయ్ దత్, ప్రకాశ్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితం ఆయన కెరీర్‌లో ఓ చేదు అనుభవంగా మిగిలిపోయింది.





# రిలీజ్ ముందే బంపరాఫర్.. యష్‌తో డేవిడ్ రెడ్డి దర్శకుడు కొత్త సినిమా?

ఫిలిం నగర్‌లో ప్రస్తుతం ఓ సరికొత్త చర్చ జోరుగా సాగుతోంది. మంచు మనోజ్ హీరోగా బ్రిటిష్ కాలం నాటి బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న పాన్-ఇండియా పీరియాడిక్ యాక్షన్ డ్రామా ‘డేవిడ్ రెడ్డి’. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న యువ దర్శకుడు హనుమ రెడ్డి యక్కంటి పేరు ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అతడి తొలి సినిమా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాకముందే, ఆయన పేరు కన్నడ రాకింగ్ స్టార్, పాన్-ఇండియా స్టార్ యష్‌తో ముడిపడి వినిపిస్తుండటం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. హనుమ రెడ్డి కథకు యష్ టీమ్ ఫిదా అయినట్లు తెలుస్తుంది. ‘కేజీఎఫ్’ ‘టాక్సిక్’ వంటి భారీ చిత్రాల తర్వాత యష్ చేయబోయే నెక్స్ట్ ప్రాజెక్ట్‌ల జాబితాలో హనుమ రెడ్డి సినిమా కూడా చేరిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. కేవలం కొత్త దర్శకుడే అయినప్పటికీ, హనుమ రెడ్డి మొదటి సినిమాకే రవి బస్రూర్, ఆచార్య వేణు, సుప్రీమ్ సుందర్ వంటి టాలెంటెడ్ అగ్ర టెక్నీషియన్లను రంగంలోకి దించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ టెక్నికల్ వాల్యూస్, సినిమా టీజర్ క్రియేట్ చేసిన ఇంపాక్ట్ చూసే యష్ స్వయంగా ఈ దర్శకుడితో చర్చలు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విపరీతమైన బజ్ కేవలం సినిమాపై ఉన్న హైప్ కారణంగా పుట్టుకొచ్చిన గాసిప్ మాత్రమేనని కొందరు సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, దర్శకుడి విజన్ చూస్తుంటే కచ్చితంగా ఇది నిజమయ్యే అవకాశాలున్నాయని మరికొందరు బలంగా నమ్ముతున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్‌పై అటు యష్ క్యాంప్ నుంచి కానీ, ఇటు హనుమ రెడ్డి వైపు నుంచి కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఏది ఏమైనా, మంచు మనోజ్ లాంటి హీరోతో ‘డేవిడ్ రెడ్డి’ ద్వారా ఇండస్ట్రీని షేక్ చేయడానికి సిద్ధమవుతున్న హనుమ రెడ్డికి, రాబోయే రోజుల్లో ఏకంగా రాష్ట్రాలు దాటి పాన్-ఇండియా రేంజ్‌లో బిగ్ ఆఫర్స్ వస్తుండటం మాత్రం తెలుగు సినిమా రంగంలో సంచలనంగా మారింది. అసలు ఈ రూమర్ వెనుక నిజమెంత ఉందనేది తెలియాలంటే కొద్దిరోజులు వేచి చూడాల్సిందే.

# తాను కూడా తెలుగమ్మాయినే

దీ రాజాసాబ్ బ్యూటీ నిధి అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగు పలు సినిమాల్లో హీరోయిన్‌గా చేసింది. ఈ ముద్దుగుమ్మ గతేడాది రిలీజైన ప్రభాస్ ది రాజాసాబ్ చిత్రంలో హీరోయిన్‌గా మెప్పించింది. ప్రస్తుతం సినిమాలు లేకపోయినా.. తాజాగా ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరైంది. ఈ సందర్భంగా తనకు ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. తెలుగబ్బాయిని పెళ్లి చేసుకుంటారా? అని ఓ రిపోర్టర్ అడగడంతో దీనిపై స్పందించింది. అది తెలియదు.. మే బీ చేసుకోవచ్చుంటూ సరదాగా నవ్వుతూ సమాధానమిచ్చింది. అంతేకాకుండా తనకు తెలుగు రాష్ట్రాలతో ఉన్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాను హైదరాబాద్‌లోనే పుట్టానని తెలిపారు. తాను కూడా తెలుగమ్మాయినేనని నిధి అగర్వాల్ స్పష్టం చేశారు. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# శర్వానంద్ భోగి.. క్రేజీ సాంగ్ రిలీజ్

టాలీవుడ్ హీరో శర్వానంద్ బైకర్ తర్వాత నటిస్తోన్న తాజా చిత్రం భోగి. ఈ మూవీకి సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే టీజర్ రిలీజ్ చేయగా ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ నుంచి క్రేజీ సాంగ్ రిలీజ్ చేశారు. ఎగిరి వరంగలేసి అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ పాటకు చంద్రబోస్ లిరిక్స్ అందించగా..నల్గొండ గద్దర్ నర్సన్న, కందుకూరి శంకర్‌బాబు, రేలారే గోపాల్ ఆలపించారు. ఈ సాంగ్ భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేశారు. కాగా.. ఈ చిత్రాన్ని 1960ల నాటి తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు నేపథ్య కథతో రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా వస్తోన్న ఈ సినిమా నవంబర్ 12న థియేటర్లలో విడుదల కానుంది.



PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THIRUMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040